PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

## మంచిమాట

సంపాదించే వ్యక్తి ఎన్నడూ వృథా చేయడు, వృథా చేసే వ్యక్తి ఎప్పటికీ సంపాదించలేడు.

విజయవాడ, హైదరాబాద్ ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు సంపుటి : 01 సంచిక : 89 ఆదివారం , జూలై 05 , 2026 , పేజీలు - 8 వెల : 3 /-

### బ్రిటిష్ వారిని ఎదరించిన


# మన్యం వీరుడు

**- అల్లూరి జయంతి సందర్భంగా పవన్ నివాళి**




**అమరావతి,జూలై 04:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. వీర యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భ ంగా, ఆ స్వాతంత్ర్య సమరయోధుడికి ప్రగాఢ నివాళులు మిగతా2లో...

# ఒకే ఇంట్లో ముగ్గురు మహిళల ఆత్మహత్య




**విజయవాడ, జూలై 04:**

కృష్ణాజిల్లా గూడూరు మండలం అనంతాయిపేటలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే ఇంట్లో ముగ్గురు మహిళలు బలవన్మరణానికి పాల్పడటం కలకలం రేపింది. అత్త రజని (60, కుమార్తె గౌరి (40), కోడలు మధు(35) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మహిళల మృతికి కుటుంబ కలహాలే కారణమని స్థానికులు భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన గూడూరు పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.



### పార్లమెంట్ వర్షాకాల

# షెడ్యూల్ ఖరారు

**జూలై20 నుంచి ఆగస్ట్ 13 వరకు సమావేశాలు**

**ఎక్స్ వేదికగా వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**


**న్యూఢిల్లీ,జూలై 04:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు పార్లమెంట్ 2026 వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దేశ ప్రాధాన్యత కలిగిన కీలక అంశాలపై అర్థవంతమైన చర్చలు, సమగ్ర మిగతా2లో...

### 61 ఏళ్ల కంగుంది భూ సమస్యకు

# ముగింపు

**● 322 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేసిన సీఎం ● సామాజిక న్యాయంపట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ముఖ్యమంత్రి వ్యాఖ్య ● ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాలు పరిష్కరిస్తాం ● అభివృద్ధి కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు : సీఎం చంద్రబాబు**

**కుప్పం, జూలై 04:** ఆరు దశాబ్దాలుగా భూమి కోసం ఎదురుచూస్తున్న కంగుంది గ్రామంలోని 322 కుటుంబాల నిరీక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు తెర దించారు. తరతరాలుగా సాగుచేస్తున్న భూములకు అధికారిక హక్కు పత్రాలు అందుకోవడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కుప్పం నియోజకవర్గంలోని కంగుందిలో నిర్వహించిన డీకేటీ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 460.19 ఎకరాల భూమికి సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. పట్టాల పంపిణీకి సంబంధించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. 61 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా గ్రామస్థులను వేధిస్తున్న భూ సమస్యను సమగ్ర రికార్డుల పరిశీలన, వివిధ కోణాల్లో మిగతా2లో...





### రొయ్యల సాగులో

# 'వైట్ గట్' వ్యాధి

**అధికారులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు**

**అమరావతి, జూలై 04:** రాష్ట్రంలో రొయ్యల సాగులో 'వైట్ గట్' వ్యాధి లక్షణాలపై మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన నివారణ చర్యలను వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు మత్స్యశాఖ అధికారులు సంబంధిత ప్రాంతాల్లో

మిగతా2లో...

### యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని

# అధిగమించాం

- ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ



2లో

### మౌలిక సదుపాయాల కల్పనకు

# 57 కోట్ల రూపాయలు మంజూరు

**అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అభివృద్ధి పనులపై సమీక్ష**



**ఏలూరు, జూలై 04:** ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని నగరపాలక, పురపాలక సంఘాలలోని ప్రజలకు ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు 57 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. స్థానిక ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశపు హాలులో శనివారం ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మేయర్ షేక్ నూర్జహాన్ జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పురపాలక సంఘాలలోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా మిగతా2లో...

### జోసెఫ్, ప్రకాశ్ రాజ్‌ల మధ్య

# అక్రమ సంబంధం

- వీరు ఇద్దరు సంఘ విద్రోహ శక్తులనడంలో సందేహం లేదు
- తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లో ప్రకాశ్ రాజ్ ఆస్కింగ్
- అక్కడి డబ్బుల కోసం ఇద్దరూ రాష్ట్రంలో ఘర్షణలకు యత్నం
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లక్ష్యంగా ప్రకాశ్ రాజ్ చర్యలు
- ఘాటు విమర్శలు చేసిన మంత్రి కందుల దుర్గేశ్



**అమరావతి,జూలై 04:** సినీనటుడు ప్రకాశ్‌రాజ్, కాకినాడకు చెందిన యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ (రావణ్) వ్యాఖ్యలపై మంత్రి కందుల దుర్గేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జస్ట్ ఆస్కింగ్ అంటున్న ప్రకాశ్ రాజ్, జోసెఫ్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జోసెఫ్ సూచనలతో ప్రకాశ్‌రాజ్ స్పందిస్తారని విమర్శించారు. ఇద్దరి మధ్య అనుబంధం ఉందనేందుకు మా దగ్గర

మిగతా2లో...



### వర్షాభావ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో

# పర్యటించండి

**ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను సిద్ధం చేయండి**

**రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించండి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సంజయ్ జాజు**

**హైదరాబాద్, జూలై 04:** తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు సిఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. వర్షభావ పరిస్థితులను అధిగమించేందుకు జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని, దీనివల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని

మిగతా2లో...

### 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం నా జీవితంలో

# ప్రత్యేక అధ్యాయం: రేవంత్



**హైదరాబాద్, జూలై 04:** రెండు దశాబ్దాల ప్రజా జీవితం మరుపురాని మధుర జ్ఞాపకం అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డిగా మొదలైన ప్రయాణం.. రేవంతన్నగా నిలిచే స్థాయికి చేరిందని అన్నారు. మిడ్జిల్ లో ప్రారంభమైన రాజకీయ జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితంపై భావోద్వేగంతో 'ఎక్స్' లో సిఎం పోస్ట్ పెట్టారు. 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం

మిగతా2లో...

# పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

చర్చోపచర్చలు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇక ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశముండగా దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, ఇతర సమకాలీన అంశాలపై కూడా ఇరు సభల్లో విస్తృతంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా వివిధ ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశముంది. ఇటీవలి పరిణామాలు, దేశీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పలు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా తన కీలక విధానాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను సభ ముందుకు తీసుకురానుంది. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ముందు ముగియనున్న ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు, చర్చలు జరిగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాల సమావేశాల్లో ఎన్డీఏ ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదన కూడా ఉండొచ్చని సమాచారం. ఇక ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీయడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# 61 ఏళ్ల కంగుంది భూ సమస్యకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యయనం చేసి పరిష్కరించినట్లు తెలిపారు. అడవి పొరంబోకు భూమిని అసైన్డ్ వేస్ట్ డ్రై భూమిగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తీసుకుని రైతులకు భూములు అందించినట్లు చెప్పారు. పేదలకు పట్టాల పంపిణీ సంతోషంగా ఉందిరైతుల పక్షాన న్యాయం ఉండటంతోనే ఈ సమస్యను పరిష్కరించగలిగామని పేర్కొన్న సీఎం, 322 మంది రైతులకు 460.19 ఎకరాల భూమిని పట్టాల రూపంలో ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని చెప్పారు. కంగుంది కోట సాక్షిగా రైతులకు పట్టాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అనేక రెవెన్యూ, భూ సమస్యలు ఉన్నాయని, ఇటీవల శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి 90 ఎకరాల భూమి దక్కడంతో పాటు రైతులకు కూడా న్యాయం జరిగిందన్నారు. వట్టిచెరుకూరు గ్రామంలో వందల ఏళ్లుగా కొనసాగుతున్న భూ సమస్యను కూడా పరిష్కరించామని, ఇప్పుడు కంగుంది సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి మరో ఏడాది సమయం పట్టే అవకాశముందని పేర్కొన్నారు. గూండాయిజానికి తావులేదుగత ప్రభుత్వ హయాంలో అనేక భూ వివాదాలు సృష్టించారని ఆరోపించిన సీఎం, ప్రజల పట్టాదార్ పాస్ పుస్తకాలపై గత పాలక పార్టీ నేతల ఫొటోలు ముద్రించారని విమర్శించారు. వాటిని తొలగించి రాజముద్రతో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశామని చెప్పారు. భూ వివాదాల పరిష్కారంలో ఓపికతో వ్యవహరించి అన్ని రికార్డులను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల భూములకు భద్రత కల్పించేందుకు సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. కుటుంబ ఆస్తి వివాదాల కారణంగా కూడా అనేక భూములు వివాదాస్పదమవుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, సోదరీమణుల హక్కులను గౌరవించాలని సూచించారు. రౌడీయిజం, గుండాయిజానికి రాష్ట్రంలో తావులేదని స్పష్టం చేసిన ఆయన, పెట్టుబడులు ఆకర్షిస్తూ పరిశ్రమలు తీసుకొస్తున్నామని, కుప్పంలోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. భవిష్యత్తులో కుప్పాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసి మరిన్ని ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అభివృద్ధిని ఆపలేరు... అడ్డుకోలేరు'కుప్పం ప్రజలంతా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్య మివ్వాలనీ సీఎం అన్నారు. పెట్రోల్, డీజిల్ వినియోగం బదులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఈ సైకిళ్లు, ఈ వెహికల్స్ వినియోగం పెంచాలనీ సూచించారు. నెట్ జీరో విధానంలో స్వచ్ఛ కుప్పం-స్వర్ణ కుప్పం సాధించాలనీ పిలుపు నిచ్చారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని.. ఇప్పటికే 1.50 లక్షల మందిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దామని వివరించారు. డ్వాక్రా మహిళా ఉత్పత్తుల కోసం స్వయం బ్రాండ్ ఏర్పాటు చేశామని..దీని ద్వారా అంతర్జాతీయ స్థాయికి డ్వాక్రా ఉత్పత్తులకు మార్కెటింగ్ వచ్చేలా చేస్తామని తెలిపారు. కుప్పం పొగురువల్లిలో రూ.9,322 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 30 ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నట్టు తెలిపారు. గత పాలనలో రాష్ట్రానికున్న బ్రాండ్ పోగొట్టారనీ.. పరిశ్రమలను వెళ్లగొట్టారు. కానీ ఈ రెండేళ్ల కాలంలో పోయిన బ్రాండ్ ను తిరిగి తెచ్చామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి యజ్ఞం చేస్తుంటే.. గొడ్డలి పార్టీ నేతలు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారనీ సీఎం ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు

# యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

**జయపుర, జూలై 04:** పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయ వంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించ లేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ- పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమి కల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు.

కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు.

అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25-26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసర మైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని రిఫైనరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.

మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం.

దేశ వనరులను సమర్థంగా వినియోగిం చాం. దౌత్య శక్తిని సానుకూల ంగా ఉపయోగించాం. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదప డుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు 57 కోట్ల రూపాయలు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు పనిచేయాలన్నారు. ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో 15 నియోజక వర్గాలలోని 10 పురపాలక సంఘాలున్నాయన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ, జంగారెడ్డి గూడెం, చింతలపూడి, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, పాలకొల్లు, ఆకివీడు, నర్సాపురం, తిరువూరు మునిసిపాలిటీలు ఉన్నాయన్నారు. వీటిల్లో ప్రతీ ఇంటికి త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పార్కులు వంటి ప్రాధమిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నామని, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భవనాలు, లేఔట్ అనుమతుల మంజూరులో క్లిష్టతను తొలగించి త్వరితగతిన అనుమతులు మంజూరుకు పలు సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. పలు రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి అనుమతుల మంజూరును రాష్ట్ర ప్రభుత్వం మరింత సరళీకృతం చేసిందన్నారు. నగరపాలక సంస్థ, పట్టణాల పరిధిలో భవనాల నిర్మాణానికి, లేఔట్ లకు నిబంధనలను పరిశీలించి అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవనాలు, లేఔట్ అనుమతుల మంజూరులో ఆస్థి పన్నుల లెక్కింపులో నిబంధనలు తప్పనిసరిగా పాటించి పన్నులు విధించాలన్నారు. సంపూర్ణ పారిశుధ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని, నగర, పట్టణ పరిధిలో పూర్తి పారిశుధ్య పరిస్థితులు ఉండాలని, రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా చూడాలన్నారు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు విద్యుత్ వాహనాలను ఉపయోగించాలని, పురపాలక సంఘాలకు వారికి అవసరమైన వాహనాలపై ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. నగరపాలక, పురపాలక సంఘాలు పౌరులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు, పన్నుల వసూళ్లను నూరుశాతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పలు పట్టణాలలో పర్యటించినప్పుడు ఇచ్చిన హామీలను పూర్తిచేసే దిశగా మునిసిపల్ కమిషనర్లు పనిచేయాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నగరంలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. మంత్రి నారాయణను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మేయర్ షేక్ నూర్జహాన్, దుశ్శాలువా ఘనంగా సత్కరించి, వేంకటేశ్వరస్వామి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. పురపాలక శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎం. ప్రభాకర రావు, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ శ్రీనివాస రావు, అదనపు డైరెక్టర్ నాగ నరసింహారావు, నగర పాలక సంస్థ కమిషనరు ఏ.భాను ప్రతాప్, ఏలూరు ఉడా ఛైర్మన్ పెద్దిబోయిన వాణిశివప్రసాదు, ఏయంసి ఛైర్మన్ పార్థసారథి, కో-ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, చోడే వెంకటరత్నం, ఇడా పరిధిలోని పురపాలక సంఘాల కమిషనర్లు, వివిధ కార్పొరే టర్లు, మెప్మా పిడి యం.రాజబాబు, పాల్గొన్నారు.

# బ్రిటిష్ వారిని ఎదరించిన మన్యం వీరుడు

(మొదటి పేజీ తరువాయి)

అర్పిస్తున్నానని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించి, గిరిజన ప్రజల హక్కులు, గౌరవం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. స్వాతంత్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారామరాజు చిరస్థాయిగా నిలిచిపోయారని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఆయన పోరాటం కేవలం ఒక ఉద్యమం మాత్రమే కాదని చెప్పారు. ధైర్యం, త్యాగం, దేశభక్తిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. అల్లూరి ఆశయాలే దేశానికి మార్గదర్శకమని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యాన్ని కాపాడాలంటే బాధ్యతతో జీవించాలని... దేశాన్ని బలోపేతం చేయాలంటే సేవాభావంతో ముందుకు సాగాలని... సమాజం కోసం నిలబడటమే నిజమైన దేశభక్తి అని అల్లూరి సీతారామరాజు జీవితం మనకు నేర్పుతుందని చెప్పుకొచ్చారు. అందరం ఆ మహానీయుని ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొంది, న్యాయం, సేవ, దేశభక్తి వంటి విలువలను ఆచరిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములం కావాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# రొయ్యల సాగులో 'వైట్ గట్' వ్యాధి

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మహదేవిపట్నంలోని ప్రభావిత రొయ్యల చెరువును అధికారులు సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు. అక్కడి నుంచి నీరు, రొయ్యలు, ఫీడ్, ఫీకల్ నమూనాలను సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపించారు. రొయ్యల నమూనాలను కైకలూరు ప్రయోగశాలకు, నీటి నాణ్యత పరీక్షల కోసం భీమవరం ప్రయోగశాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే సమస్యపై సమగ్ర అధ్యయనం కోసం ఫిషరీస్ యూనివర్సిటీ వంటి సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. శాస్త్రీయ సూచనల మేరకు వ్యాధి నియంత్రణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.

# జోసెఫ్, ప్రకాశ్ రాజ్‌ల మధ్య అక్రమ సంబంధం

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలున్నాయి. జోసెఫ్ ప్రశ్నించగానే.. జస్ట్ ఆస్కింగ్ అంటూ ప్రకాశ్‌రాజ్ వస్తారు. పవన్ కల్యాణ్ లక్ష్యంగా ఇద్దరూ కలిసి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెరముందు వీళ్లుంటే.. తెర వెనుక ఎవరున్నారో తేలాలి. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే ఈ కుట్ర సాగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కుట్రలు చేస్తున్నారు. ఇలాంటి సంఘవిద్రోహ శక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. వైకాపా పాలనలో జస్ట్ ఆస్కింగ్ అని ఎందుకు అడగలేకపోయారో చెప్పాలన్నారు. పవన్ కల్యాణ్‌ను ఒక కుల చట్రంలో బంధించేందుకు కుట్రలు చేస్తున్నారు. ప్రశ్నించడం అంటే.. బూతులు తిట్టడం.. వ్యక్తిగత విమర్శలు చేయడమా? ప్యాలెస్ నుంచి వచ్చే డబ్బు కోసమే ప్రకాశ్‌రాజ్ మాట్లాడుతున్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జరిగే ఈ కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని కందుల పిలుపునిచ్చారు. నటుడు ప్రకాష్‌రాజ్ చేసిన ట్వీట్‌పై మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించేలా కొందరు వ్యవహరిస్తున్నారని అన్నారు.

ప్రకాష్‌రాజ్‌తో పాటు జోసెఫ్ రావణ్‌పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రకాష్‌రాజ్, జోసెఫ్ రావణ్ సంఘవిద్రోహ శక్తులుగా మారారని విమర్శించారు. ప్రకాష్‌రాజ్‌కు జోసెఫ్ రావణ్‌తో ఏమైనా సంబంధం ఉందా అనే అనుమానాలు వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై ప్రకాష్‌రాజ్ ఎందుకు స్పందించలేదని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ పాలనలో జరిగిన అకృత్యాలు, హిందూ ఆలయాలపై దాడుల సమయంలో ఆయన ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. అంతేకాకుండా, తాడేపల్లి ప్యాలెస్ నుంచి మీకు ప్రతి నెలా ఎంత డబ్బు అందుతోందని ప్రకాష్‌రాజ్‌ను ఉద్దేశించి మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించి విధ్వంసకర వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో 'జస్ట్ ఆస్కింగ్' అంటూ గొంతు చించుకునే ప్రకాష్ రాజ్‌కు, బూతులు తిట్టే జోసెఫ్ రావణ్‌కు మధ్య అపవిత్ర, అక్రమ సంబంధం ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధానికి, చీకటి ఒప్పందాలకు సంబంధించిన పక్కా ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. జోసెఫ్ రావణ్ ప్రమేయం, సూచనలతోనే ప్రకాష్ రాజ్ సోషల్ మీడియాలో స్పందిస్తుంటాడని.. రావణ్ ప్రశ్నించమంటూ లైన్‌లోకి రాగానే, ప్రకాష్ రాజ్ 'జస్ట్ ఆస్కింగ్' అంటూ తెరపైకి వస్తాడని మండిపడ్డారు. 'నా లింక్ లు ఓపెన్ చేస్తే.. మీకు అసలు మ్యాటర్ అర్థమవుతుంది' అంటూ ప్రకాష్ రాజ్, రావణ్ మాట్లాడుకున్న ఆడియో కాల్ కూడా ఇప్పుడు బయటకు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వీరిద్దరూ కలిసి పెద్ద ఎత్తున కుట్రలు పన్నుతున్నారని కందుల దుర్గేష్ ఆరోపించారు. ప్యాలెస్ నుంచి వచ్చే డబ్బు కోసమే, ఈ రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేకపోయినా ప్రకాష్ రాజ్ ఇక్కడ మాట్లాడుతున్నాడని విమర్శించారు. వీరు కేవలం డబ్బు కోసమే కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, మత ఘర్షణల మంటల్లో చలి కాచుకునే నైజం వీరిదని దుయ్యబట్టారు.

## 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం నా జీవితంలో
# ప్రత్యేక అధ్యాయం: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

తన జీవితంలో ప్రత్యేక అధ్యాయం అని ప్రతి సందర్భం, సంఘటన, సంఘర్షణలో అండగా ఉన్న ప్రజలకు కృతజ్ఞతలు రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలనేదే తన సంకల్పం అని రాష్ట్ర పునర్నిర్మాణంలో శ్రామికుడిగా పనిచేస్తానని హామీ ఇస్తున్నానని చెప్పారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సేవకుడిగా ఉంటానని, రేవంతన్నగా ప్రజల హృదయాల్లో మరింత స్థానం సంపాదించుకుంటానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# వర్షాభావ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించండి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్యా శాఖల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించిన ఆయన, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా జరిగేలా గట్టి నిఘా ఉంచాలని, పంటల వైవిధ్యం పై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో కాలానుగుణ వ్యాధుల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం తప్పనిసరని సీఎస్ స్పష్టం చేశారు. పారిశుధ్యం, దోమల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతూనే, వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కొరత లేకుండా సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటశాలలకు అనువైన స్థలాలను గుర్తించి, అక్కడ మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాధాన్యతా అంశాలన్నింటినీ కలెక్టర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నిరంతర సమీక్షలు జరపాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

కింగ్ King Daily News Paper

## సంపాదకీయం

### సర్ పక్రయకు రాజకీయ పార్టీలే

# సహకరించాలి!

సర్ ప్రక్రియతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు కంగారు పడుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ఉన్న మద్దతుదారుల ఓట్లు పోతాయన్న భావనలో ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రావారిలో చాలామందికి తెలంగాణలో ఓటు ఉంది. దీనిపై వారు ఆందోళన చెందుతున్నారు. రెండు ఓట్లు ఉంటే తొలగించడం ఖాయం. అలాగే హైదరాబాద్,విజయవాడ లాంటి తదితర పట్టణాల్లో ఉన్నవారికి కూడా అటు సొంతూళ్లు, ఇక్కడా ఓట్లు ఉన్నాయి. వీటిని తొలగిస్తే ఎలా అన్న ఆందోళనలో ఉన్నారు. అన్నింటికి మించి పాతబస్తీ లోనే ఎక్కువ గందరగోళం కనిపిస్తోంది. ఇక్కడ తిష్టవేసిన రోహింగ్యాలతో పాటు, ఇతర దేశాల వారిని గుర్తించడం కొంచెం కష్టమే. ఇకపోతే అధికారులు రోజువారీ సమీక్ష చేస్తూ సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి పొరపాట్లు రాలేదు. నకిలీ ఓట్లను



నిరోధించేందుకు పక్కాగా ఓ వ్యవస్థ అంటూ లేదు. ఆధార్, పాన్ కార్డులకు పర్మినెంట్ నంబర్ ఉంటోంది. కానీ ఓటుకు అలాంటిదేమీ లేదు. అలాంటి పక్కా వ్యవస్త ఉంటే తప్ప ఎన్నిసార్లు సర్ ప్రక్రియ చేపట్టినా నకిలీ ఓట్లు తొలగింపు అసాధ్యమే. ఇకపోతే ఇల్లుమారిన లేదా, చనిపోయిన వారి ఓట్లను ఎలా తొలగిస్తారన్నది కూడా ప్రశ్నే. ఇదిలావుంటే అన్ని రాజకీయ పార్టీలు సమావేశాలు పెట్టి తమ కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిపోకుండా చూడాలని జాగ్రత్తలు చెబుతున్నాయి. అందుకు బూత్‌లెవల్లో శిక్షణ కూడా ఇచ్చారు. ఓ వైపు ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే సమావేశాలు కొనసాగుతున్నాయి. దీనిని బట్టి రాజకీయ పార్టీల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. నకిలీ ఓట్లను తొలగించే విధానాన్ని కేంద్ర ఎన్నికల సంఘం సర్ ద్వారా గత కొన్నేళ్లుగా సంస్కరిస్తోంది. ఇది కొత్తగా బిజెపి ఏలుబడిలో తీసుకువచ్చిందేమీ కాదు. గతంలో యూపిఎ హయాంలోనూ సర్ ప్రక్రియ సాగింది. అయితే అప్పట్లో తూతమంత్రంగా సాగడంతో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. 'సర్' పక్రియ చట్టబద్ధమేనని, కానీ వాటి కోసం అవలంబించే పద్ధతుల్లో మార్పులు తెచ్చుకోవాలని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం అన్ని రాజకీయ పార్టీలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి హితవు చెప్పింది. ఓటు హక్కు ఒకటే యువత భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు ఉన్న ఏకైక ఆయుధమని నమ్ముతుంటాం. ఓటు ఉంటేనే నేతలు ఉంటారు. అధికారం ఉంటుంది. అందుకే ఓట్ల కోసం అభ్యర్థులు, పార్టీలు డబ్బులు విరజిమ్మడం ద్వారా అధికార పీఠం దక్కించుకునేందుకు నానా గడ్డీ కరుస్తుంటారు. ఇప్పుడు సర్ ప్రక్రియ ద్వారా తమవారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడడం ఇందులో భాగమే.ప్రజాస్వామ్యంలో ధనస్వామ్యం చొరబడిన తరవాత ప్రజాస్వామ్యం ఇప్పుడు వికటిస్తున్నది. ఈ పరిస్థితుల్లో 'ఓటు' దుర్వినియోగం అవుతోంది. డబ్బులు పెట్టి ఓట్లు కొనసడం అలవాటు చేసుకున్నారు. దొంగ ఓట్లతో జాతర నడిపిస్తున్నారు. స్థానికంగా లేని వారికి ఓటు హక్కు కల్పించడం, ఆ ఓటును ఎవరో వేసేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సర్' పేరుతో అసలుసిసలు ఓటర్లను జాబితాలోంచి తీసేస్తున్నారన్న ఆరోపణల మధ్య రాజకీయ పార్టీలు ఓట్లను దక్కించుకునేందుకు జాగ్రత్త పడుతున్నాయి. బీహార్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, తదితర రాష్ట్రాలకు సర్ ప్రక్రియ పూర్తయిన తరవాతనే ఎన్నికలు జరిగాయి. కొన్ని చోట్ల ప్రభుత్వాలు మారడంతో ఓట్లను తొలగిస్తున్నారన్న ప్రచారం చేపట్టారు. ఇంత ప్రక్షాళన జరిగినా కొన్ని చోట్ల అక్రమంగా తమ ఓట్లు తొలగించారన్న ఆవేదనలు వినిపిస్తూనే ఉన్నాయి. సాధారణ పౌరులెవరికీ 'సర్' పట్ల ఎలాంటి అసంతృప్తి లేదు. ఈ పక్రియలో ఓటు హక్కు కోల్పోయామని ఆందోళన చెందిన ఓటర్లు కూడా ఇప్పుడు ఒక్కక్కరూ ఆందోళన చెందుతున్నారు. ఏ వ్యవస్థలో అయినా లోపభూయిష్టమైన విధానాలకు చెక్ పెట్టాల్సిందే. ఓటు ఉన్నవారు నిర్భయమంగా ఉండాల్సిందే. ఎలాంటి ఆందోళనలు అవసరం లేదు. ఎన్నికల సంఘం కూడా అలాంటి వారిని ఎక్కడా తప్పు పట్టడం లేదు. జాబితాలో తొలగించడం లేదు. అవగాహన లేనివారు మాత్రమే ఆందోళనతో అయోమయంలో పడిపోతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ఎంతో విశ్వసనీయత కలిగి ఉండటం అవసరం. రెండు ఓట్లు, ఇక్కడ లేని వారి ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు తొలగించేందుకు ఇసికి రాజకీయ పార్టీలు సహకరిస్తే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది.

కానీ రాజకీయా పార్టీలు అలా చేయడం లేదు. రాజకీయ పార్టీల చర్యలు ఓటర్లలోనూ గందరగోళంలఅఓ పడేసేలా ఉంటోంది. ఓట్లు పోతాయంటూ చేస్తున్న హెచ్చరికలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు తమ ఓటు ఎక్కడ పోతుందో అన్న ఆందోళన చెందుతున్నారు. శాశ్వతంగా ఒకే ప్రాంతంలో నివసించే వారిఓట్ల జోలికి ఇసి వెళ్లడం లేదు. కొన్ని చోట్ల తాము వెళ్లినప్పుడు ఓటర్లు అక్కడ లేకపోవడం, తగిన కారణాలు చూపక పోవడంతో తొలగించడం జరుగుతోంది. ఇంటింటికీ వెళ్లి ధృవీకరణద్వారా జాబితాను జల్లెడ పడుతున్నారు. ఒకటి కన్నాఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదై, వారు మరో చోట నివసిస్తుంటే వారి ఓటు హక్కు ఆ ప్రాంతానికే మార్చుకోవాలి. ఎక్కడ శాశ్వత నివాసం ఉంటుందో అక్కడే ఓటును పొందాలి. అంతేగానీ పలుచోట్ల ఓటును కలిగి ఉండడం కూడా నేరం. ఇలాంటి విషయాలను రాజకీయా పార్టీలు ప్రచారం చేయడం లేదు. రాజకీయ ఎత్తుగడ కోసం ఓట్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నాయి. 'సర్' పూర్తిగా చట్టబద్దమైన పారదర్శక పక్రియ అనడంలో సందేహమే లేదు.

# కవితకు ఎన్నికల సంఘం షాక్



### టిఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకోవాలని నోటీస్

### అలాంటి ప్రసక్తి లేదంటూ స్పష్టం చేసిన కవిత

### అవసరమైతే సుప్రీంపు ఆశ్రయిస్తామని వెల్లడి

**హైదరాబాద్,జులై4:** కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది. పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే కొత్త పేర్లు ఇచ్చేది లేదని.. న్యాయపోరాటానికే సిద్ధమని కవిత స్పష్టం చేశారు.

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సంచలనంగా మారిన కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' సంక్షిప్త నామంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఇఅఎ) పంపిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. పార్టీ పేరు మార్చుకోవాలంటూ ఈసీ పంపిన నోటీసులపై పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం లేఖ తమకు అందిందని, వారు లేవనెత్తిన రెండు ప్రధాన అభ్యంతరాలకు తాము ఇప్పటికే పూర్తిస్థాయిలో చట్టపరమైన సమాధానాలు ఇచ్చామని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ సంక్షిప్త నామం ఎప్పటికీ 'టిఆర్ఎస్ మాత్రమేనని ఆమె తేల్చి చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించినట్లుగా తాము కొత్త పేర్లు గానీ, ప్రత్యామ్నాయ సంక్షిప్త నామాలు గానీ ఇచ్చే ప్రసక్తే లేదని కవిత మీడియా ముఖంగా కుండబద్దలు కొట్టారు. ప్రజా క్షేత్రంలో ఇప్పటికే 'టిఆర్ఎస్ పేరుతో తాము దూసుకుపోతున్నామని, ఈ తరుణంలో వెనక్కితగ్గే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈసీ తమ వివరణను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే, దీనిపై అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేయడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. పిలుపునిచ్చారు. భారత్ రాష్ట్ర సమితి నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కొత్త పార్టీని స్థాపించి, తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రాజేసేలా 'టిఆర్ఎస్ ' అనే సంక్షిప్త నామాన్ని ఎంచుకున్నారు. గతంలో తన తండ్రి కేసీఆర్ నేతృత్వంలో కొనసాగిన పాత పేరును గుర్తుచేసేలా ఉండటంతో ఈ పేరు ప్రజల్లోకి వేగంగా దూసుకెళ్లింది. అయితే, టెక్నికల్ మరియు లీగల్ అభ్యంతరాల నేపథ్యంలో ఈసీ నుంచి 15 రోజుల గడువుతో నోటీసులు రావడం, దానికి కవిత ధీటుగా బదులివ్వడం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పరిణామం కవిత రాజకీయ ప్రస్థానానికి ఒక సవాల్‌గా మారినప్పటికీ, ఆమె దీనిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.

# ఇరాన్ సుప్రీం ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం

### భారత బృందంలో బీహార్ గవర్నర్, కేంద్రమంత్రి



**టెహ్రాన్,జులై4:** అమెరికా దాడుల్లో మృతిచెందిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 28న మరణించిన 86 ఏళ్ల ఖమేనీకి చివరి వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు టెహ్రాన్ నగరానికి తరలివచ్చారు. దేశ జెండాతో కప్పిన ఖమేనీ పార్థివదేహాన్ని నల్ల తలపాగా ఉంచిన శవపేటికలో పెట్టి అంతిమ సందర్శనకు ఉంచారు. అమెరికా దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఖమేనీ కుటుంబ సభ్యుల పార్థివదేహాలనూ ఆయన పక్కనే ఉంచారు. అందులో ఖమేనీ 14 నెలల మనవరాలి చిన్న శవపేటిక అందరి మనసులను కలచివేస్తోంది. ఆ చిన్నారి శవపేటిక పక్కనే ఆమె ఫొటోను కూడా ఉంచారు. వారం రోజుల అంతిమ సంస్కారాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రమే ఖమేనీ పార్థివదేహం టెహ్రాన్‌కు చేరుకుంది. దీంతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం వెలుపల భారీ సంఖ్యలో అభిమానులు, మద్దతుదారులు బారులు తీరారు. శనివారం ఉదయం గ్రాండ్ మొసల్లా ద్వారాలు తెరవగానే వేలాది మంది లోపలికి ప్రవేశించి ఖమేనీకి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎర్ర జెండాలు చేతబట్టి వచ్చిన మద్దతుదారులు అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. వారి నినాదాలతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం మార్మోగిపోతోంది. 'నా ప్రియమైన నాయకుడికి వీడ్కోలు చెప్పేందుకు వచ్చాను. ఇలాంటి రోజు వస్తుందని ఎన్నడూ ఊహించ లేదు. ఈ విషాదాన్ని చూడకముందే నేను చనిపోయి ఉంటే బాగుండేది' అంటూ ఓ యువకుడు భావోద్వేగానికి గురయ్యాడు. కాగా, రాబోయే మూడు రోజుల్లో ఒక్క టెహ్రాన్‌లోనే 1.5 నుంచి 2 కోట్ల మంది వరకు ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొనే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, అమెరికాతో చర్చలకు ప్రధాన ప్రతినిధిగా వ్యవహరించిన మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ సహా పలువురు ప్రముఖులు ఖమేనీకి నివాళు లర్పించారు. తాజా దాడుల్లో మరణించిన రివల్యూషనరీ గార్డ్స్ మాజీ చీఫ్ స్థానంలో నియమితులైన అహ్మద్ వాహిదీ కూడా అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నారు. భారత్ తరఫున బిహార్ గవర్నర్ సయ్యద్ అటా హుస్సైనీన్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరిటా ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. కాగా, సోమవారం వరకు ఖమేనీ పార్థివదేహాన్ని టెహ్రాన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నగరంలో భారీ అంతిమయాత్ర నిర్వహిస్తారు. మంగళవారం నాడు పవిత్ర నగరమైన ఖోమ్‌కు, బుధవారం ఇరాక్‌లోని పవిత్ర ప్రాంతాలకు తీసుకెళ్తారు. గురువారం నాడు ఈశాన్య ఇరాన్‌లోని ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# పాపికొండల యాత్ర మళ్లీ ప్రారంభం



### రాజమండ్రి, భద్రాచలం నుంచి యధావిధిగా యాత్ర

**రాజమండ్రి,జూలై4:** భద్రతా కారణాల దృష్ట్యా గత జూన్ చివరి వారంలో తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రపంచ ప్రసిద్ధ పాపికొండలు బోటింగ్ విహారయాత్రకు ఎట్టకేలకు అధికారులు మళ్లీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గోదావరి నది ఉధృతి తగ్గుముఖం పట్టడం, పర్యాటక బోట్ల ఫిట్‌నెస్ మరియు భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాత్రను అటు రాజమండ్రి పుష్కర ఘాట్ నుండి, ఇటు భద్రాచలం నుండి పర్యాటకుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చారు. ప్రకృతి ప్రేమికులకు, కుటుంబ సమేతంగా ఆహ్లాదకరమైన సమయాన్ని గడపాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశం. గోదావరి జలవిహారంలో పర్యాటకులకు ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలను వీక్షించే అద్భుతమైన అవకాశం లభిస్తుంది. ఈ టూర్ ప్యాకేజీలో భాగంగా గండిపోచమ్మ ఆలయం, సుందరమైన పాపికొండలు, మరియు ప్రశాంతమైన పేరంటాలపల్లి ఆశ్రమం వరకు బోటింగ్ ప్రయాణం సాగుతుంది. ప్రయాణీకుల భద్రతకు పెద్దపీట వేస్తూ లైఫ్ జాకెట్లు మరియు అనుభవజ్ఞులైన సిబ్బందిని బోట్లలో అందుబాటులో ఉంచారు. ఇక టికెట్ ధరల విషయానికి వస్తే పెద్దలకు రూ. 1250, మరియు 5 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లలకు రూ. 1050 గా నిర్ణయించారు. చాలా కాలం తర్వాత బోటింగ్ పునఃప్రారంభం కావడంతో పర్యాటక రంగం మళ్లీ కళకళలాడనుంది.

# భూ భారతి పోర్టల్‌లోకి చొరబడిన దొంగలు - రాత్రికి రాత్రే రూ.కోట్ల విలువైన భూముల మార్పిడి


**హైదరాబాద్ :** ధరణి/ భూభారతిలోని సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు ఏకంగా పోర్టల్?లోకి చొరబడ్డారు. గుట్టుగా భూముల హక్కులను మార్చేశారు. అసైన్డ్, ప్రభుత్వ భూముల్లోనూ రిజిస్ట్రేషన్లు చేశారు. ప్రభుత్వానికి అందిన ఫోరెన్సిక్ నివేదికలో కీలక అంశాలు ఉన్నాయి. అక్రమాలను తీవ్రంగా పరిణించిన ప్రభుత్వం, చర్యల కోసం ఇప్పటికే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది.ఓ వ్యక్తి పేరుపైకి రాత్రికి రాత్రే రూ.కోట్ల విలువైన భూములు : హైదరాబాద్ మహానగరాన్ని ఆనుకుని ఉన్న ఓ జిల్లాలో ఓ వ్యక్తి పేరుపైకి రాత్రికి రాత్రే రూ.కోట్ల విలువైన కొన్ని ఎకరాల భూముల మార్పిడి జరిగింది. మరో జిల్లాలో రైతులు ప్రభుత్వానికి చెల్లించిన రిజిస్ట్రేషన్ల ఛార్జీ మొత్తాన్ని మధ్యలోనే కాజేశారు. ఇలాంటి అక్రమాలు సాగుభూముల పోర్టల్‌లో భారీగానే చోటు చేసుకున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ ఏడాది జనవరిలో భువనగిరిలో అక్రమాలు వెలుగు చూడటంతో ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించింది.రెవెన్యూ, సైబర్ క్రైమ్స్, రిజిస్ట్రేషన్లు, ఎన్ఐసీ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాల నిపుణులు రంగంలోకి దిగారు. లోతైన విచారణ తర్వాత సర్కారుకు నివేదిక అందజేశారు. అక్రమాలకు పాల్పడ్డ బాధ్యులపై ఎలా చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేయడానికి జిల్లాల కలెక్టర్లు, ఐటీ కమ్యూనికేషన్స్, ఎన్ఐసీ, సైబర్ క్రైమ్ నిపుణులతో ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది.ప్రభుత్వానికి చెల్లించిన రిజిస్ట్రేషన్ల ఛార్జీలు స్వాహా : విలువైన భూములే లక్ష్యంగా పోర్టల్‌లో అక్రమాలకు తెగబడ్డట్టు తెలుస్తోంది. ఆధారాలేవీ వెబ్‌సైట్‌లో చేర్చకుండానే కొన్ని భూముల యాజమాన్య హక్కులు మారినట్లు గుర్తించారు. ప్రభుత్వ భూములకు సైతం రిజిస్ట్రేషన్లు పూర్తి చేశారు. వివాదాల్లో ఉన్న భూములకూ యాజమాన్య హక్కులు సృష్టించారు. సర్వే నంబర్లు లేని భూములకు కొత్తవి సృష్టించడం వంటి అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. అధికారికంగా దస్త్రాల బట్వాడా లేకుండానే పలు కంప్యూటర్లను వినియోగించినట్లు అనంతరం డిజిటల్ ఫుట్‌ప్రింట్స్‌ను గుర్తించకుండా అక్రమార్కులు జాగ్రత్త పడ్డట్లు భావిస్తున్నారు.పలు మాడ్యూళ్లను వినియోగించి ఇలా హక్కుల మార్పిడి చేసినట్లు ఫోరెన్సిక్ విచారణలో నిపుణుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ఎవరు ఈ అక్రమాలకు పాల్పడ్డారనేది గుర్తించి, ఎలాంటి చర్యలు చేపట్టాలనేది ప్రత్యేక బృందం ప్రభుత్వానికి నివేదించనుంది. అక్రమార్కులు వినియోగించిన టెక్నాలజీ, అక్రమాల బాధ్యులు, సహకరించింది ఎవరో కూడా గుర్తించనున్నారు.ధరణి, భూ భారతిలోని సాంకేతిక లోపాలతో అక్రమాలు : ధరణి పోర్టల్ రూపకల్పన, నిర్వహణను 2020లో ఓ ప్రైవేటు సంస్థ చేపట్టింది. ఆ ఏడాది నవంబర్ రెండో తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు-మ్యుటేషన్లు ప్రారంభమయ్యాయి. మీసేవా కేంద్రాల ద్వారా పోర్టల్‌లోని మాడ్యూళ్ల ప్రకారం దరఖాస్తు చేసుకుంటే ఆ మేరకు సేవలు అందేలా డిజైన్ చేశారు. పోర్టల్‌లో తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు అప్పటి ప్రభుత్వం 2021 నుంచి దశల వారీగా 33 మాడ్యూళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే వాటిని ఆసరాగా తీసుకుని కొందరు పోర్టల్‌లోకి చొరబడినట్లు అనుమానిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్‌ను భూభారతిగా మార్చింది. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్-చీ×జ భూభారతిని నిర్వహిస్తున్నా, ధరణి నాటి సాంకేతికతే ఉండిపోయింది.

# వరంగల్ భద్రకాళి ఆలయం వద్ద ఉద్రిక్తత.. బీజేపీ నేతలను అడ్డుకున్న పోలీసులు



**వరంగల్ జిల్లా, జులై 4 :** వరంగల్ నగరంలోని ప్రముఖ భద్రకాళీ ఆలయం వద్ద (శనివారం) ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తడిబట్టలతో ఆలయంలో స్నానాలు చేయడం వల్ల ఆలయం అపవిత్రమైందని ఆరోపిస్తూ, ఆలయ సంప్రోక్షణ నిర్వహించేందు కు బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆలయానికి చేరుకున్నారు. అయితే, పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని భావించిన పోలీసులు బీజేపీ నాయకులను ఆలయ ప్రాంగణంలోకి అనుమతి ంచలేదు. దీంతో బీజేపీ కార్యకర్తలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఆలయం పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఆలయ పవిత్రతకు భంగం కలిగిందని పేర్కొంటూ సంప్రోక్షణ నిర్వహించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు, శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యగా వారిని అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు. భద్రకాళీ ఆలయం వద్ద జరిగిన ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఆలయ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు.


# హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు స్వాధీనం.. ఆరుగురి అరెస్ట్




**హైదరాబాద్:** క్షణాల్లో కండరాలు పెంచుకోవాలనే యువత ఆకాంక్షను ఆసరాగా చేసుకుని అక్రమంగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, ముషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.6.50 లక్షల విలువైన 770కి పైగా స్టెరాయిడ్స్ వయల్స్, యాంపూల్స్, ఇంజెక్షన్లతో పాటు మొబైల్ ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం.. 'డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే జిమ్ ట్రైనర్లు స్టెరాయిడ్స్‌ను ఆన్‌లైన్ ద్వారా తెప్పించి యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఆన్‌లైన్ జిమ్ ట్రైనర్ బట్టే శివ, మహమ్మద్ ఫుర్ఖానుద్దీన్ ఫైసల్‌తో పాటు మరో నలుగురు సబ్-సెల్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 'మెడ్‌హౌస్ ఫార్మా', పంజాబ్‌కు చెందిన 'షిప్ రాకెట్' వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, కొరియర్ సేవల ద్వారా హైదరాబాద్‌కు తెప్పించి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముదిద్ చౌహాన్, పంజాబ్‌కు చెందిన రాజన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నారని' తెలిపారు.ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే కొంతమంది యువకులు కృత్రిమ మేధస్సు (కూ×) సాయంతో నకిలీ వైద్యుల ప్రిస్క్రిప్షన్లు రూపొందించి మెడికల్ షాపుల నుంచి కూడా స్టెరాయిడ్స్ కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో బయటపడిందని తెలిపారు. జిమ్ యజమానులు, ట్రైనర్లు, సభ్యుల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామని, నగరంలోని జిమ్‌లలో ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ వైభవ్ గైక్వాడ్ స్పష్టం చేశారు.

# ఐటీ కారిడార్స్‌లో కొత్త ట్రెండ్ - మాఫియా నైట్స్ గేమ్‌తో కేఫ్‌లు ఫుల్

హైదరాబాద్: మహానగరాల్లోని ఉద్యోగులు తమ ఒత్తిడి నుంచి బయటపడటానికి జిమ్?, యోగాలు మాత్రమే కాకుండా వినోదంపైనా దృష్టి సారిస్తున్నారు. ఎప్పటికప్పుడు సరికొత్త ట్రెండ్స్‌ను సృష్టిస్తూ, ఐదు రోజులు పడిన శ్రమను వీకెండ్‌లో మర్చిపోయేలా వినూత్న రీతిలో ఎంజాయ్ చేస్తున్నారు. రొటీన్‌గా పార్టీలు, పబ్‌లు, సినిమాలు, లాంగ్ రైడింగ్?లను మాత్రమే ఎంచుకోవడం లేదు. మెదడును మరింత ఉత్తేజపరిచే మైండ్ గేమ్స్ వైపు సిటీ ఆసక్తి కనబరుస్తున్నారు. హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో ఇటీవల ఈ తరహా మరో కొత్త గేమ్ హవా నడుస్తోంది.పలు పాత్రలను ఎంచుకొని : మైండ్‌స్పేస్ పరసరాల్లోని ప్రముఖ కేఫ్‌లు, సోషల్ లాంజ్‌ల్లో మాఫియా నైట్ అనే కొత్త ఈవెంట్‌లో యువత జోరుగా పాల్గొంటోంది. ఈ గేమ్‌ను ఆడేందుకు కొందరు అపరిచిత వ్యక్తులు ఓ ప్రదేశంలో కలుసుకుంటారు. ఇందులో భాగంగా మాఫియా, డాక్టర్లు, పోలీసులు, నగరంలోని స్థానిక వ్యక్తులుగా రహస్య పాత్రలను ఎంచుకుంటారు. వాటికి అనుగుణంగా నటన, వ్యూహాత్మక ఆలోచనలు, సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తారు. ఈ క్రమంలో ఎవరు నిజాయతీగా వారి పాత్రను పోషిస్తున్నారో కనిపెట్టడానికి ప్రయత్నిస్తారు. ఈ సమయంలో పరస్పరం వాదించుకుంటారు. సరదాగా నిందలు వేసుకుంటారు. ప్రస్తుతం ఈ వినోదానికి యువత బాగా ఆకర్షితమవుతోంది. కొత్త స్నేహితుల పరిచయానికి వేదికగా : ఈ మాఫియా నైట్ గేమ్ ఆడాలంటే కనిష్ఠంగా 7గురు కావాల్సి ఉంటుంది. గరిష్ఠంగా 24 మందితో ఆడొచ్చు. గేమ్ సభ్యుల్లో కచ్చితంగా ఒక డిటెక్టివ్, డాక్టర్, వ్యాఖ్యాత (నరేటర్)గా వ్యవహరిస్తారు. మిగిలిన వారిలో కొందరు మాఫియా గ్యాంగ్‌లా, మరి కొంతమంది నగర ప్రజల పాత్రలు పోషిస్తారు. ఇలా ఒకే రకమైన ఉద్యోగం చేసేవారు ఓ చోట కలిసి, కేవలం నైపుణ్యాలను మెరుగుపరు చుకోవడం కోసమే కాకుండా, కొత్త స్నేహాలు చిగురించడానికి ఇదో



చక్కని వేదికగా నిలుస్తోంది. మాఫియా గేమ్ ఆడేదెలా : గేమ్ స్టార్ట్ చేయడానికి ముందే ఉన్నవారిలో ఒకరిని వ్యాఖ్యాతగా ఎన్నుకుం టారు. మిగిలిన ఆటగాళ్లకు కార్డు లేదా చీటీ రూపంలో వారి పాత్రలను సీక్రెట్?గా కేటాయి స్తారు.మాఫియా - ఈ పాత్ర వహించేవారు రహస్యంగా నగరవాసులను ఒక్కొక్కరిగా గేమ్? నుంచి ఎలిమినేట్ చేస్తారు.నగర ప్రజలు - తమ మధ్య దాగున్న మాఫియా కిల్లర్స్ ఎవరో కనిపెట్టడమే వీరి లక్ష్యం.పోలీసులు లేదా డిటెక్టివ్?లు - వీరు మాఫియాగా భావించిన వ్యక్తి అవునో కాదో నిర్ధారించుకునేందుకు వ్యాఖ్యాతను సైగలతో అడిగి తెలుసుకుంటారు. డాక్టర్లు - మాఫియా దాడి నుంచి ఇతరులను కాపాడటం వీరి బాధ్యత.ఆట సాగే విధానంలో రెండు దశలుంటాయిరాత్రి దశ : అందరినీ కళ్లు మూసుకొమ్మంటూ వ్యాఖ్యాత ఆదేశిస్తారు. మాఫియా కళ్లు తెరిచి ఒకరిని చంపుతుంది. అనంతరం డాక్టర్? కూడా కళ్లు తెరిచి ఒకరిని కాపాడతారు. చివరిగా డిటెక్టివ్? ఒకరిని తనిఖీ చేస్తారు.పగటి దశ : అందరూ కళ్లు తెరిచే ఆడతారు. రాత్రి చనిపోయిందెవరో వ్యాఖ్యాత ప్రకటిస్తారు. గేమ్‌లో ఉండే అందరూ తమలో మాఫియా ఎవరై ఉంటారోనని చర్చించుకుంటారు. అనంతరం ఓటింగ్ ద్వారా ఒకరిని ఎన్నుకొని గేమ్ నుంచి ఎలిమినేట్ చేస్తారు. చివరిగా సభ్యులందరిలో మాఫియాను కనిపెట్టి ఎలిమినేట్ చేస్తే నగరవాసులు విజయం సాధిస్తారు. ఒకవేళ మాఫియా వ్యక్తులు నగరవాసులతో సమానమైతే మాఫియానే గెలిచినట్లు పరిగణిస్తారు.దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా : ఈ మాఫియా గేమ్ కేవలం మన హైదరాబాద్?లోనే కాదు దేశంలోని ప్రధాన నగరాల్లోనూ ట్రెంట్ అవుతోంది. ప్రధాన ఐటీ హబ్? బెంగళూరులో పెద్ద పెద్ద కేఫలలో ఈ ఈవెంట్లకు ఆడేందుకు ఏకంగా బుక్ మై షో ద్వారా టికెట్లను బుక్ చేసుకొని పాల్గొనవచ్చు. దేశ రాజధాని దిల్లీలో రాత్రివేళలో స్పెషలిస్ట్ గేమ్ కేఫ్?లు ఈ ఆటకు ఆతిథ్యం అందిస్తున్నాయి. ముంబయిలోని అంధేరి, జుహూ ప్రాంతాల్లో మాఫియా నైట్స్‌ను గేమింగ్ క్లబ్‌లలో వినూత్నంగా నిర్వహిస్తున్నారు. నేరుగానే కాకుండా మొబైల్‌లో ఆడేందుకు మాఫియా నైట్స్ పేరుతో యాప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

# చిన్నారులకు ప్రాణం పోస్తున్న సత్యసాయి ఆస్పత్రి.. విజయ్, హరీశ్ ప్రశంసలు

**సిద్ధిపేట, జులై 4:** జిల్లాలోని కొండపాక సత్య సాయి సంజీవని శిశు హృదయాలయ హాస్పిటల్‌ను సినీ నటుడు విజయ్ దేవరకొండ, మాజీ మంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఆస్పత్రిలో 500 మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 6000 గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడెక్కడి నుంచో పిల్లలు సత్యసాయి ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ప్రతి మనిషి తనకు చేతనైన సాయం చేయాలని... మనం చేసిన మంచే చివరకు మిగులుతుందని చెప్పుకొచ్చారు.తన ఏడాది జీతాన్ని ఈ దేవాలయానికి(సత్యసాయి ఆస్పత్రి) విరాళంగా ఇస్తున్నట్లు హరీశ్ ప్రకటించారు. పుట్టిన బిడ్డ గుండెలో రంధ్రం ఉంది, ప్రాణాలు నిలవడం కష్టం అన్న స్థితిలో వారికి ప్రాణాలు పోస్తే.. ఆ చిన్నారి ప్రాణాలతో పాటు వారి తల్లిదండ్రులు ప్రాణాలనూ కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ ఆస్పత్రిని రాబోయే రోజుల్లో రీసెర్చ్ సెంటర్‌గా



అభివృద్ధి చేస్తామని ఛైర్మన్ చెప్పారన్నారు. తెలంగాణ నుంచి స్వతహాగా హీరోగా ఎదిగిన వ్యక్తి విజయ్ దేవరకొండ అని.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయనదని కొనియాడా రు. కరోనా సమయంలో వేలాది మందికి సాయం అందించారని గుర్తుచేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సత్యసాయి స్కూల్లోనే విజయ్ దేవరకొండ చదివారన్నారు. ఇక్కడ కులం, మతం లేదని.. ఆపదలో ఉన్న పిల్లలకు సేవలందిస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు.వారి సేవలు వెలకట్టలేనివి: విజయ్ దేవరకొండఅనంతపురంలో ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన వ్యవస్థ ఎన్నో రకాల సేవలందిస్తోందని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. 'ఈరోజు నేను ఇలా ఉన్నానంటే సత్యసాయి స్కూల్లో అందించిన విద్యే కారణం. కొందరు వ్యక్తులు చూపించే ప్రేమ, దయ వల్ల అనేక మంది జీవితాలు మారిపోతాయి. అలాంటి ప్రేమను చూపించిన గొప్ప వ్యక్తి సత్యసాయి. ఇక్కడ చికిత్స పొందిన చిన్నారులు రేపు ఎలాంటి మార్పులు తీసుకొస్తారో సమాజం చూస్తుంది. ఒక లీడర్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంతానికి, పిల్లల వైద్యానికి ఎంతో మేలు చేస్తోంది. హరీశ్ రావు తీసుకున్న నిర్ణయం, శ్రమ వల్ల ఇంత గొప్ప ఆస్పత్రి ఇక్కడికి వచ్చింది. ఛైర్మన్ శ్రీనివాస్, ఆయన వైద్య బృందం చేస్తున్న సేవలు విజయ్ దేవరకొండ కొనియాడారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**మిర్యాలగూడ, జూలై 04 :** ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను బీఎల్ఓలు, అధికారులు సమిష్టిగా పారదర్శకంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణ శివారులోని నందిపాడులో ఇంటింటి సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. అర్హులైన వారి ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా బీఎల్ఓలు ఇంటింటి సర్వేలో నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పక్షాల నాయకులు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫారాలు నింపి క్రమంలో నిరక్షరాస్యులు ఉన్నట్లయితే బి ఎల్ ఓ బాధ్యత తీసుకుని సరైన సమాచారాన్ని ఓటర్ల నుండి తీసుకుని ఫారాలను పూర్తి చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తాసీల్దార్, ఆర్ఐ ఉన్నారు.

# బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**ఇల్లెందు, జూలై 04 :** గ్రామాలలో బీఆర్ఎస్ బలోపేతానికి పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. శనివారం ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ఇల్లెందు మండల బీఆర్ఎస్ బీఎల్ఏ లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు సవరణ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలం, ప్రతి మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ లు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కలిసి తమ పరిధిలోనే ఓటరు సవరణ కార్యక్రమంలో పాల్గొని వారికి అవగాహన కల్పిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అవగాహన కల్పించాలని గ్రామాలలో విరివిగా ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్క ఓటరుకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# 100 రోజుల్లో 185 కేసులు కల్తీ ఆహారంపై హెచ్-ఫాస్ట్ పంజా

**హైదరాబాద్:** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ మాఫియాపై పోలీసులు భారీ స్థాయిలో ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో నాసిరకం, కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సేఫ్టీ టీమ్ ( హెచ్ ఫాస్ట్ ) టీమ్ కేవలం 100 రోజుల్లోనే సంచలన ఫలితాలు సాధించింది. మార్చి 19వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 185 కేసులు నమోదు చేసి.. 121 టన్నులకుపైగా కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.టాస్క్‌ఫోర్స్ డీసీపీ ఆధ్వర్యంలో 36 మంది సభ్యులతో పనిచేస్తున్న




హెచ్ ఫాస్ట్ బృందం జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు, బేక రీలు, ఆహార తయారీ కేంద్రాలు, గోదాములు, ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీలు, హాస్టల్ కిచెన్లు, వాటర్ ప్లాంట్లపై విస్తృతంగా దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే అనేక ఆహార పదార్థాలు వెలుగులోకి రావడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది.స్వాధీనం చేసుకున్న వాటిలో 27 వేల కిలోల నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్, 25 వేల కిలోల రసాయనాలతో కృత్రిమంగా పండించిన పండ్లు.. 60 టన్నులకు పైగా చికెన్ వ్యర్థాలు, 15 టన్నుల నాసిరకం మాంసం.. 9,260 కిలోల నిల్వ పచ్చళ్లు.. కల్తీ ఖోవా, టీ పొడి, పన్నీర్, క్రీమ్, నెయ్యి, పెరుగు వంటి పదార్థాలు ఉన్నాయి. ముఖ్యంగా పన్నీర్ తయారీలో ప్రమాదకర రసాయనాలు వినియోగి స్తున్నట్లు అధికారులు గుర్తించారు.ప్రాంతాల వారీగా చూస్తే రాజేంద్రనగర్ జోన్‌లో అత్యధి కంగా 55 కేసులు, గోల్కొండలో 44, సికిం ద్రాబాద్‌లో 35, చార్మినార్‌లో 21, శంషా బాద్‌లో 13, జూబ్లీహిల్స్‌లో 12, ఖైరతాబాద్‌లో 5 కేసులు నమోదయ్యాయి. అదనంగా మరో 247 కేసులను ఫుడ్ సేఫ్టీ విభాగానికి తదుపరి చర్యల కోసం బదిలీ చేశారు.

## రాజధాని విషయంలో విధానం లేని నినాదం



**అమరావతి, జూలై 4:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజధానిపై జగన్‌కు కనీస అవగాహన లేదన్నారు. 'మావిగన్' తూటా లేని గన్ అని.. అది పేలదంటూ సెటైర్ విసిరారు. 'నిన్న మూడు రాజధానులు మా నినాదం అన్నారు.. ఈరోజు మావిగన్ మా నినాదం అన్నారు.. రేపు ఏమిటో అర్థం కానీ అయోమయం జగన్నాధం మా నినాదం అనే విధంగా జగన్ తీరు ఉంది' అంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం వికసిత్ భారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణ ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. జగన్ సంకల్పం, ధ్యేయం మాత్రం వినాశక ఏపీ అంటూ మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్ నేతృత్వంలో రాష్ట్రం సమగ్ర సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతోందని లంకా దినకర్ అన్నారు. హార్టికల్చర్ హబ్‌గా 1 లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమ, మార్కాపురం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. సర్వతోముఖాభివృద్ధికి డబుల్ ఇంజి న్ సర్కార్ కృషి చేస్తోందన్నారు. జగన్ ఈ అభివృద్ధి నుంచి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. మిగిలిన ప్రాంత ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారంటూ లంకా దినకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# పాలకులు మారినా పాలసీలు మారకూడదు ప్రపంచస్థాయి కోచ్‌లను తీసుకొస్తాం

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి వరల్డ్ క్లాస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు జేఎస్?డబ్ల్యూ సంస్థ ముందుకు వచ్చిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం రాత్రి కామన్ వెల్త్, ఆసియా క్రీడలకు ఎంపికైన ఎలైట్ ప్లేయర్స్‌తో మంత్రి డిన్నర్ మీట్ నిర్వహించారు. అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని లోకేశ్ ఆకాంక్షించారు. ఏపీలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి క్రీడాకారులకు అందుతున్న ప్రోత్సాహంపై వాకబు చేశారు. గతంలో ఏపీలో మంచి కోచ్‌లు ఉండేవారని, 2019లో ప్రభుత్వం మారాక వారందరినీ తొలగించారని పలువురు క్రీడాకా ఓరులు మంత్రి దృష్టికి తెచ్చారు. పాలకులు మారినా పాలసీలు మారకూడదన్న లోకేశ్ క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌లను నియమిస్తామన్నారు. అథ్లెట్ల శిక్షణ కోసం రూ.2.23 కోట్లు విడుదల: రాష్ట్రంలో స్పోర్ట్స్ ట్రైనింగ్ అండ్ ఎడ్యుకేషన్ పై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు చెప్పారు. ఆంధ్రా



క్రికెట్ అసోసియేషన్ క్రికెట్?తో పాటు ఇతర క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించి విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఆసియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్, పారా కామన్ వెల్త్ గేమ్స్‌కు ఎంపికైన 18 మంది అథ్లెట్ల శిక్షణ కోసం ప్రభుత్వం రూ.2.23 కోట్లు విడుదల చేసిందని లోకేశ్ అన్నారు. క్రీడాకారుల మరింత సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయి మెడల్స్ సాధించి రాష్ట్రాన్ని ప్రపంచ క్రీడాపటంలో నిలపాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. పాలకులు మారినా పాలసీలు మారకూడదు: ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం మంచి కోచ్‌లను తొలగించిందని తెలిపారు. గతంలో గుంటూరులో విదేశీ కోచ్‌లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దీనిపై స్పందించిన లోకేశ్ పాలకులు మారినా పాలసీలు మారకూడదని అన్నారు. 'క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు ప్రపంచస్థాయి కోచ్‌లను రాష్ట్రానికి తీసుకొస్తామన్నారు. అత్యుత్తమ క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు జేఎస్‌డబ్ల్యూ సంస్థ అంగీకారం తెలిపిందని వెల్లడించారు. స్పోర్ట్స్ ట్రైనింగ్ అండ్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. శిక్షణ ఇచ్చేందుకు ప్రపంచస్థాయి కోచ్‌లను ఈ సమావేశంలో పీవీ సింధు, సాత్విక్ సాయిరాజ్ (బ్యాడ్మింటన్), జ్యోతిక శ్రీ, వెంకటరామిరెడ్డి, ఆర్.స్వాతి, భవానీ యాదవ్, కుసుమ రావాడ, రష్మి, మల్లల అనూష, శిరీష, కుంజా రజిత (అథ్లెటిక్స్), గణేష్ మణిరత్నం, యుక్తశ్రీ (ఆర్చరీ), తీర్థసామదేవ్ (స్విమ్మింగ్), భవానీ కార్తీక్ (పారా స్విమ్మింగ్) పాల్గొన్నారు.

# సంజీవని ప్రాజెక్టు అమలు తీరుపై సీఎం చంద్రబాబు ఆరా

**కుప్పం/అమరావతి, జూలై 4:** కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్, డయాలసిస్ సెంటర్లను చంద్రబాబు ప్రారంభించారు. సీటీ స్కాన్ ద్వారా రోజూ ఎంత మందికి సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ 30 నుంచి 40 మందికి పరీక్షలు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కుప్పం ఏరియా ఆస్పత్రిని సందర్శించి.. వ్యర్థాలను వదిలేయడంపై ఆరా తీశారు. చెత్తను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సంజీవని కార్యక్రమంలో డేటా అనుసంధానమనేది ముఖ్యమని చంద్రబాబు వెల్లడించారు. హెల్త్ రికార్డులు డిజిటలైజ్ చేయడంతోపాటు.. ప్రతి అంశంలోనూ డేటా ఇంటిగ్రేషన్ చేయాలని ఆదేశించారు. డయాలసిస్ వార్డును సందర్శించగా..




పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కుప్పం ఏరియా ఆస్పత్రికి డయాలసిస్ నిమిత్తం వస్తున్నారని అధికారులు తెలిపారు. సంజీవని ప్రాజెక్టు అమలు తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజలు సంతృప్తి చెందాలని.. కుప్పంలో ఏ మేరకు ప్రజలకు మేలు కలిగిందనే వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో పంచతత్వ కాన్సెప్టుతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ పరిశీలించిన ముఖ్యమంత్రి.. ఆపై మొక్క నాటారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డవారికి మెడిటేషన్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడేలా సహకారం అందిస్తున్నట్టు సీఎంకు బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులు వివరించారు. డ్రగ్స్, గంజాయి వంటి వాటిని నివారించేలా మరింత కఠినంగా ఉండాలని పోలీసు ఉన్నతాధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల సమయంలో వైద్యులకు తక్షణ సమాచారం అందించేలా ఓ ఎక్విప్మెంట్‌ను రూపొందించిన బాలుడిని సీఎం అభినందించారు. కుప్పం నగరంలో ఏర్పాటు చేసిన స్వర్ణ కుప్పం-స్వచ్ఛ కుప్పం ఎంట్రన్స్ ఆర్చ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు జిల్లా ప్రజాప్రతినిధులు, కుప్పం స్థానిక నేతలు, చిత్తూరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మా బిడ్డను పోలీసులే చంపేశారు



**విజయవాడ, జూలై 4 :** గాదె సాయికృష్ణ కేసుకు సంబంధించి మెజిస్టీరియల్ విచారణ కొనసాగుతోంది. విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విచారణకు సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, మేనమామ నాగేశ్వరరావు, మేనత్త (శనివారం) హాజరై తమ వాంగ్మూలాల ను సమర్పించారు. ఈ కేసు విచారణ సందర్భంగా.. పోలీసులపై విజయలక్ష్మి సంచల న ఆరోపణలు చేశారు. తన కుమారుడు సాయికృష్ణను పోలీసులే చంపేసి, అనంతరం మృతదేహాన్ని మాయం చేశారని ఆరోపించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణ ఉన్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లామని విజయలక్ష్మి తెలిపారు. అయితే, అప్పటి సీఐ నాగరాజు తన కుమారుడిని చూడనీయకుండా వెనక్కి పంపించారని అన్నారు. ఈ కేసులో న్యాయం చేయాలని విచారణాధికారిని సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి వేడుకున్నారు. దాదాపు రెండు గంటలకు పైగా మెజిస్టీరియల్ విచారణ కొనసాగింది. ఈ కేసులో పూర్తి నిజాలు వెలుగులోకి రావాలంటే సమగ్ర, నిష్పాక్షిక విచారణ అవసరమని డిమాండ్ చేశారు. ఈ కేసు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, మెజిస్టీరియల్ విచారణలో వెలుగులోకి వచ్చే అంశాలు కీలకంగా మారనున్నాయి.

## ఆంధ్రాలో విషాదం.. ఒకే ఇంట్లో ముగ్గురు మహిళల ఆత్మహత్య




**కృష్ణా జిల్లా:** ఏపీలోని కృష్ణా జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. గూడూరు మండలం అనంతయ్యపేటలోని ఒకే ఇంట్లో ముగ్గురు మహిళలు ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. మృతులను అనుముకొండ రజిని (60), ఆమె కుమార్తె తోట గౌరి(40), కోడలు మధు(35)గా పోలీసులు గుర్తించారు. ఒకే ఇంట్లో ముగ్గురు మహిళలు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు మహిళల మృతదేహాలకు పంచనామా నిర్వహించిన పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసమస్యల కారణంగానే వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని ప్రాథమికంగా భావిస్తున్నాయి. అయితే అసలు కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

# ఆదివాసీల హక్కుల కోసం అల్లూరి పోరాడారు:

**విశాఖపట్నం, జూలై 4 :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి భావం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడి బ్రిటిష్ పాలనకు సవాల్ విసిరిన మహావీరుడిగా అల్లూరి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా (శనివారం) గాజువాకలోని ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అల్లూరి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద.. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు:



పల్లా శ్రీనివాసరావుఅలాగే, గాజువాకలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఘన నివాళులు అర్పించారు. యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. వివేకానంద చూపిన మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. యువత వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొణిజేటి రోశయ్య.. ప్రజాసేవ పట్ల అంకిత భావంతో పనిచేశారు: వాన్ని పెంపొందించిన మహనీయుడు స్వామి పల్లా శ్రీనివాసరావుమాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా పల్లా శ్రీనివాసరావు ఘన నివాళులు అర్పించారు. నిజాయితీ, నిరాడంబరత, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన రాజకీయాలకు రోశయ్య ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రజా సమస్యలపై అపారమైన అవగాహన, శాసనసభలో ఆయన చూపిన ప్రతిభ చిరస్మరణీయమని వ్యాఖ్యానించారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా రోశయ్య సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. నేటి తరానికి రోశయ్య జీవితం, స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

# కుప్పం ఆస్పత్రి ఆవరణలో చెత్తాచెదారం - సీఎం చంద్రబాబు ఆగ్రహం

**కుప్పం:** కుప్పం ఏరియా ఆసుపత్రిలో సీటీ స్కాన్ సెంట ర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత సంజీవని ఎగ్జిబిషన్ స్టాల్‌ను సందర్శించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వైద్య సేవలపై సీఎం ఆరా తీశారు. హాస్పిటల్ ఆవరణలో చెత్తాచెదారం, వ్యర్థాలు ఉండటంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఎందుకిలా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై అసహనం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా వ్యర్థాలు క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 2వ రోజు పర్యటన కొనసాగుతోంది. నియోజకవర్గ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పర్యటన సాగుతోంది. స్థానికులు, పార్టీ అభిమానులు ముఖ్యమంత్రిని కలిసేందుకు భారీగా తరలి వచ్చారు. ఈ క్రమంలో ప్రజల వద్దకు వెళ్లిన సీఎం, వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. స్థానికులతో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా పలువురు స్థానికులు తమ నియోజకవర్గ, వ్యక్తిగత సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేశారు. అర్జీలను స్వీకరించిన సీఎం సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నెట్ జీరో మోడల్ గృహాలు సందర్శన: అనంతరం చంద్రబాబు నలగంపల్లో గ్రామంలో పర్యటించారు. గ్రామంలో వినూత్నంగా జీరో విధానాన్ని అవలంబిస్తోన్న ఇళ్లను సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు. పర్యావరణహితంగా రూపుదిద్దుకున్న ఈ ఇళ్లలోని రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ, ఇండక్షన్ కుక్?టాప్ వినియోగం, టెర్రస్ గార్డెనింగ్, వర్షపునీటి సంరక్షణ వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ఆరా: గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి పర్యావరణహిత పద్ధతులను పాటించడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. నలగంపల్లిలోని ఓ గ్రామస్థుడి ఇంటికి ముఖ్యమంత్రి స్వయంగా వెళ్లారు. ఆ కుటుంబ సభ్యులతో సీఎం ముచ్చటించారు. అదే విధంగా సోలార్ విద్యుత్ వినియోగంపై ఆరా తీశారు. ఇంటిపై ఎన్ని ప్యానెళ్లు పెట్టారు? సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ మీ ఇంటి అవసరాలకు సరిపోతుందా? బిల్లులు ఏమైనా తగ్గాయా? అంటూ వివరాలు అడిగి సీఎం తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తమ ఇంటికి రావడం, స్వయంగా వివరాలు అడగడంతో ఆ కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. త్వరలో కుప్పంలో బంగారం ఉత్పత్తి చేస్తాం: రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇందులో ప్రైవేటు రంగం వాటా రూ.60 వేల కోట్లు కాగా ప్రభుత్వం రూ.40 వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటించిన చంద్రబాబు రూ.117 కోట్లతో అధునాతన బస్‌స్టేషన్, డిపో నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కుప్పం చరిత్ర మార్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పలుకుదాం. అడిడాస్ పరిశ్రమ ద్వారా 20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్, పౌల్ట్రీ పరిశ్రమలు వచ్చాయి. 10 చేరుతుంది. డ్వాక్రా సంఘాల ద్వారా గడ్డి పెంచి కమ్యూనిటీ ఫోరమ్‌ల ద్వారా సరఫరా చేస్తాం. కుప్పం నియోజకవర్గం ఆర్టికల్చర్ హబ్‌గా తయారు కావాలి. వాణిజ్య, కూరగాయ పంటల ద్వారా మంచి ఆదాయం వస్తుంది." - సీఎం చంద్రబాబు

## మావిగన్ అంటే కూటమి నేతల్లో భయం



**అమరావతి :** అమరావతి ఎరుతో చంద్రబాబు అంతులేని అవినీతి, మోయలేని అప్పులు చేస్తున్నారని వైసీపీ మాజీ మంత్రి పేర్నినాని ఆరోపించారు. మావిగన్ పేరు చెప్పగానే కూటమి నేతల్లో భయం చుట్టుకుంటుందని విమర్శించారు. వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని ఎప్పుడు పూర్తి అవుతుందో , ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారో సమాధానం చెప్పడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి రూ. 50 వేల కోట్లు అప్పులు తెచ్చి ఆఫీసులు కడుతున్నారని పేర్కొన్నారు. రైతుల జీవితాలతో చంద్రబాబు ఆటలాడు ని మండిప డ్డారు. అమరావతి రైతులను కలిసేందుకు వెళ్తే దాడులు చేస్తున్నారని అన్నారు. కచ్చితంగా అమరావతి రైతుల వద్దకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. రాజధానిలో పేదలకు జగన్ ఇచ్చిన 50 వేల ఇళ్ల పట్టాలు రద్దు చేశారని, జనాలు లేని చోటు రాజధాని ఎందుకని ప్రశ్నించారు. రెండేళ్ల పాలనలో కులాల పేరుతో రెచ్చగొట్టడం తప్ప ఏం చేశారని నిలదీశారు. యూట్యూబర్ రావణ్‌ను అరెస్ట్ చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. కులాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని పేర్నినాని విమర్శించారు. సాయికృష్ణ మృతదేహం పోలీసు స్టేషన్ టెర్రస్‌పై కాల్చి బూడిద చేశారా? స్టేషన్‌లో సీసీ ఫుటేజీ ం బయటపెట్టడం లేదని ప్రశ్నించారు.

PRGI NO: APTEL/26/A1204

# 'తీస్తా' ప్రాజెక్ట్ విషయంలో అన్ని పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటాం



**న్యూ ఢిల్లీ :** బంగ్లాదేశ్‌లోని ప్రాజెక్ట్‌ల అభివృద్ధికి తాము అందిస్తున్న సహాయం పరస్పరం అంగీకరించిన రోడ్‌మ్యాప్ ఆధారంగా సాగుతున్నాయని, తీస్తా నది విషయంలో జరుగుతున్న తాజా పరి ణామాలన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసిం ది. తీస్తా నది ప్రాజెక్ట్‌కు సంబంధించి తమ సమగ్ర విధానంలో ఉన్న అన్ని పరిణామాలను ఢిల్లీ పరిగణనలోకి తీసుకుంటుందని పేర్కొంది. తీస్తా నది ప్రాజెక్ట్‌పై తమ అభిప్రాయాలను గత ంలోనే బంగ్లాదేశ్‌కు తెలియజేశామని వెల్లడ ించింది. బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహమాన్ ఇటీవల చైనా పర్యటన సందర్భంగా ఢాకా, బీజి ంగ్‌లు తీస్తా నది సమగ్ర నిర్వహణ, పున రుద్ధరణ ప్రాజెక్ట్‌పై చర్చించాయి. అనంతరం ఈ ప్రాజెక్ట్‌కు సాయం చేస్తామని చైనా ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత విదేశా ంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తాజాగా స్పంది ంచారు. బంగ్లాదేశ్‌లోని ప్రాజెక్ట్‌ల అభివృద్ధికి భారత్ అందించే సహాయం పరస్పరం అంగీ కరించిన ఒక రోడ్‌మ్యాప్‌పై ఆధారపడి ఉంటుం ది. దీనిని క్రమం తప్పకుండా సమీక్షిస్తారు. తీస్తా నది ప్రాజెక్ట్‌పై మా అభిప్రాయాలను గతంలోనే బంగ్లాదేశ్‌కు తెలియజేశాం. తీస్తా సమస్యకు సంబంధించిన మా సమగ్ర విధాన ంలోని అన్ని పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటాం. బంగ్లాదేశ్‌లోని వ్యూహాత్మకమైన మోంగ్లా పోర్టు, చైనా నుంచి యుద్ధ విమానాలను కొనుగోలు చేయాలనే బంగ్లా ప్రణాళికలపై దృష్టి పెడతాం. అవసరమని భావిస్తే తగిన చర్యలు తీసుకుంటాం. –ణధీర్ జైస్వాల్, భారత విదేశాంగ శాఖ ప్రతినిధివ ంరింత బలపడిన చైనా, బంగ్లా బంధంకాగా, ఇటీవలే బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహమాన్ చైనాలో పర్యటించారు. ఆ పర్యటన సందర్భం గానే మోంగ్లా పోర్టు సమీపంలో ప్రత్యేక ఆర్థికమండలి అభివృద్ధి ప్రాజెక్టును భారత్‌ను కాదని చైనాకు అప్పజెప్పారు. బంగ్లాలో చిట్టగాంగ్ తరవాత రెండో అతిపెద్ద ఓడరేవు అయిన మోంగ్లా బంగాల్‌లోని కోల్‌కతాకు సమీపంలోనే ఉంది. ఈ ప్రాజెక్టు ముసుగులో బంగాళాఖాతంలో బీజింగ్ నిఘా పెరిగితే భారత్‌కు కొత్త చిక్కులు తప్పకపోవచ్చనే వాదనలు ఉన్నాయి. అలాగే ఇండియా–బంగ్లాదేశ్ మధ్య వివాదాస్పద 'తీస్తా నది నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్ట్' విషయంలోనూ చైనా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రాజెక్ట్‌పై భారత్ ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ బంగ్లాకు తన సహకారాన్ని డ్రాగన్ పునరుద్ఘాటించింది. ఈ విషయంలో మూడో పక్షం ప్రభావం తమపై ఉండబోదని స్పష్టం చేసింది. తీస్తాను బంగ్లాదేశ్‌కు జీవనోపాధి ప్రాజెక్ట్‌గా పేర్కొంది. ఈ ప్రాజెక్ట్‌కు మద్దతుగా తన వంతు సాయం చేయడానికి చైనా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని వెల్లడించింది.'కోర్టు పరిధిలో ఉందని ఆ నిర్ణయం తీసుకున్నాం' ఆస్ట్రేలియా, కువైట్, యూఏఈలలోని కాన్సులర్ సేవలపైనా రణ్‌ధీర్ జైస్వాల్ స్పందించారు. ఆస్ట్రేలియా, కువైట్, యూఏఈలలోని భారత మిషన్లు పరిమిత కాన్సులర్ సేవలను అందిస్తూనే ఉన్నాయని స్పష్టం చేశారు. "భారత మిషన్లు అందించే కాన్సులర్ సేవలకు మద్దతునిస్తున్న ఈ దేశాల్లోని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల కార్యకలాపాలను నిలిపివేశాం. ఎందుకంటే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. ఈ విషయంపై కోర్టు ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నాం" అని జైస్వాల్ స్పష్టం చేశారు. పాక్‌కు యునెస్కో వార్నింగ్– భారత్ ఏమందంటే? పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో ఉన్న ప్రపంచ వారసత్వ సంపదైన తక్షశిలలో పాక్ పురావస్తుశాఖ చేపట్టిన కొత్త నిర్మాణాలను యునెస్కో తప్పుపట్టిందని వచ్చిన వార్తలు ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. సాంస్కృతిక వారసత్వానికి సంబంధించినవి అందులో ముఖ్యంగా యునెస్కో గుర్తించినవి ఏ ఒక్క వ్యక్తికి లేదా దేశానికి చెందినవి కావని తెలిపారు. అవి యావత్ ప్రపంచానికి చెందినవని గుర్తు చేశారు.

# వైద్యురాలి మృతి కేసులో దోషిగా తేలిన బీజేపీ ఎమ్మెల్యే.. నాలుగేళ్ల జైలుశిక్ష






**బిహార్:** బిహార్‌లోని సాహెబ్‌గంజ్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే రాజుకుమార్ సింగ్‌కు ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు నాలుగేళ్ల జైలుశిక్ష విధించింది. 2019 న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా జరిగిన ఫైరింగ్‌లో డాక్టర్ అర్చనా గుప్తా మృతిచెందిన కేసులో ఆయన్ను దోషిగా తేల్చుతూ తీర్పు వెలువరించింది న్యాయస్థానం. ఈ కేసులో ఆయనకు జైలుశిక్షతో పాటు రూ.25 లక్షల జరిమానా కూడా విధించింది. 2018 డిసెంబరు 31న అర్ధరాత్రి ఢిల్లీలోని ఫతేపూర్ బేరీ ప్రాంతంలో రాజుకుమార్ సింగ్ ఫామ్‌హౌస్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వ హించారు. ఈ సెలబ్రేషన్స్‌లో ఆయన గాల్లోకి కాల్పులు జరిపారు. ఆ టైమ్‌లో అక్కడే ఉన్న డాక్టర్ అర్చనా గుప్తా(45) తలకు బుల్లెట్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆ తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారా మె. ఈ ఘటనపై నమోదైన కేసులో విచారణ చేపట్టిన న్యాయస్థానం.. గత జూన్‌లో రాజుకుమార్ సింగ్‌ను బీఎన్ఎస్–304(2) సహా ఆయుధ చట్టంలోని నిబంధనల్ని ఉల్లంఘించారని దోషిగా తేల్చింది. అయితే.. శిక్షను ఖరారు చేసే సమయంలో రాజుకుమార్ సింగ్‌కు ఎలాంటి హత్యోద్దేశం లేదని ఆయన తరఫు న్యాయవాదులు వాదించారు. ప్రజాప్రతినిధిగా ఆయనకు మంచి పేరుండటంతో శిక్షను తగ్గించాలని కూడా కోర్టును కోరారు. అయితే.. నేర తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. జరిమానా విధించింది. ఈ తీర్పు రాజుకుమార్ సింగ్ రాజకీయ భవిష్యత్తుపై ఏమేర ప్రభావం చూపుతుందనే విషయం చర్చనీయాంశమైంది.

# పేరు, జాతీయత ఆధారంగా 'హిందూ హోదా'ను కాదనలేరు





**చెన్నై:** ఒక వ్యక్తి పేరు, జాతీయత ఆధారంగా హిందూ హోదాను తిరస్కరించలేరని, హిందూ మతంలోకి మారే వ్యక్తులకు ఎలాంటి వేడుకలు, సర్టిఫికెట్లు అవసరం లేదని మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హిందువుగా మారాలని అనుకునే వారికి నమ్మకం, చిత్తశుద్ధి ఉంటే చాలని పేర్కొంది. అమెరికా పౌరురాలైన లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్‌ను హిందువుగా గుర్తించడంతోపాటు హిందూ సంప్రదాయ మహిళగానే భావించాలని తేల్చిచెప్పింది. ఆలయ సంప్రదాయాలు, ఆగమశాస్త్రం ప్రకారం దేవాలయాల్లోకి ప్రవేశించే ఇతర హిందూ మహిళలకు ఉన్న హక్కులను లారాకు కూడా వర్తింపజేయాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ డి. భరత్ చక్రవర్తి నేతృత్వంలోని మదురై ధర్మాసనం తీర్పు చెప్పింది. కాగా, తాను హిందూమతం స్వీకరించి, హైందవ సంప్రదాయాన్ని ఆచరిస్తు న్నప్పటికీ తంజావూరు వరదరాజపెరుమాళ్ ఆలయంలోకి ప్రవేశించేందుకు నిరాకరిస్తున్నారని పేర్కొం టూ లారా ఫ్రాన్సెస్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఆమె దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ డి. భరత చక్రవర్తి నేతృత్వంలోని మదురై ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో తమిళనాడు హిందూ రెలిజియస్, చారిటబుల్ ఎండోమెంట్స్ విభాగం, లారా తరఫు వాదనలను, సాక్ష్యాధారాలను పరిశీలించింది. అనంతరం.. లారా ఫ్రానట?్సకు ఆలయాల్లోకి ప్రవేశించే హక్కు ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆమె ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం రాష్ట్ర దేవదాయశాఖను తీవ్రంగా తప్పుబట్టింది.

# ఉగ్రవాదంపై ఉక్కుపాదం- ఆ 23 మందిని 'టెర్రరిస్టులు'గా ప్రకటించిన కేంద్రం




**న్యూ ఢిల్లీ :** ఉగ్రవాదుల విషయంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌లో ఆశ్ర యం పొందుతూ జైషే మహ్మద్, లష్కరే తోయి బా సహా ఇతర టెర్రర్ సంస్థలతో సంబంధం ఉన్న 23 మందిని ఉగ్రవాద నిరోధక చట్టం కింద ఉగ్రవాదులుగా ప్రకటించింది. ఈ మేం ్కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శనివారం ఒక ఉత్తర్వు విడుదల చేసింది. ఉగ్రవాదులు ఎవరెవరంటేజైషే మహ్మద్ ఉగ్రసంస్థకు చెందిన మసూద్ అలియాస్ కశ్మీరీ, మొహమ్మద్ ముస్సా దిక్ అలియాస్ డాక్టర్, ముఫ్తీ మొహమ్మద్ అస్గర్ ఖాన్ అలియాస్ అబూ సాద్, హఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీ జర్రార్, అబ్దుల్లా జిహాదీ, గులాం ఫరీద్, మౌలానా ఇమ్దాద్ ఉల్లా మక్కీ, వసీం నూర్ జాట్‌లను కేంద్రం యూఏ పీఏ చట్టం కింద ఉగ్రవాదులుగా ప్రకటించింది. అలాగే లష్కరే తోయిబా టెర్రర్ గ్రూప్‌నకు చెందిన ఫిర్దౌస్ అహ్మద్ భట్, హరూన్ రషీద్ గనాయ్, బిలాల్ అహ్మద్ మీర్, అబిద్ ఖయూమ్ లోన్ నజీర్ అహ్మద్ గుజ్జర్, అబ్దుల్ రవూఫ్ అలియాస్ హాఫీజ్ రవూఫ్, అష్ఫాక్ అహ్మద్, హాఫీజ్ ఖలీద్ వలీద్, మౌలానా సైఫుల్లా, మౌలానా సైఫుల్లా తైబీ, ఓవైస్ ఫరూజ్, ఖారీ యాకూబ్ షేక్, రానా ఇష్తీకర్, మహ్మద్ షాహీద్ ఫైసల్ (అల్ ఖైదా, ఐఎస్ఐఎస్‌లతో కూడా సంబంధాలు) వంటివారికి టెర్రరిస్ట్‌లుగా ప్రకటిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలుకేంద్ర హోం శాఖ ప్రకటించిన ఉగ్రవాదుల జాబితాలో ఉన్న వ్యక్తులు దేశానికి వ్యతిరేకంగా అనేక రకాల ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడ్డారు. సరిహద్దు వెంబడి డ్రోన్ల ద్వారా ఆయుధాలను సరఫరా చేశారు. అలాగే మందుగుండు సామాగ్రిని సరఫరా చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద దాడులకు ప్రణాళికలు రచించడం, అలాగే టెర్రర్ కార్యకలాపాల పరిధిని విస్తరించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ముష్కరులను యూఏపీఏ ఉగ్రవాదుల జాబితాలో కేంద్ర హోం శాఖ చేర్చింది. "పాకి స్థాన్‌లోని నరోవాల్ జిల్లా షకం ఘర్ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 38 ఏళ్ల వయసున్న మహమ్మద్ ముసాద్దిక్ ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌కు చెందిన వ్యక్తి. ఈ సంస్థను ఇప్పటికే యూఏపీఏ చట్టం ప్రకారం ఉగ్ర సంస్థగా ప్రకటించాం. జమ్ముకశ్మీర్‌లోకి పాకిస్థానీ ఉగ్రవాదుల చొరబా టుకు సంబంధించి జైషే మహ్మద్ నిర్వహించే ప్రధాన కార్యకలాపాల్లో మహమ్మద్ ముసాద్దిక్ ఒకడు. అలాగే 2023 ఏప్రిల్ 22న భద్రకార్యకలాపాల్లో పాలుపంచుకున్నాడని కేంద్ర ్తా దళాలపై జైషే మహ్మద్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఇతడి హస్తం ఉంది" అని కేంద్ర హోం శాఖ ఉత్తర్వు లో పేర్కొంది. ప్రక్రియ ఏంటంటే చట్టవి రుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (యూఏపీఏ)–1967 ప్రకారం ఎవరైనా వ్యక్తి ఉగ్రవాద కార్యకలాపాల్లో పాలుపంచుకున్నాడని కేంద్ర ప్రభుత్వం భావిస్తే, అతడి పేరును టెర్రరిస్ట్‌గా ప్రకటించే అధికారం సర్కార్‌కు ఉంది. యూఏపీఏ జాబితాలో ఉగ్రవాదుల పేర్లను చేర్చడం వల్ల జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) వారి ఆర్థిక లావాదేవీలను నిలిపివేసేందుకు, ఆయుధాల అమ్మకాలపై ఆంక్షలు విధించేందుకు, వారి ఆస్తులను జప్తు చేసేందుకు వీలు కలుగుతుంది. 2019లో ఉగ్రవాద నిరోధక చట్టాన్ని సవరించి వ్యక్తిగత ఉగ్రవాదులను కూడా యూఏపీఏ టెర్రరిస్ట్‌ల జాబితాలో చేర్చారు. ఈ సవరణకు ముందు కేవలం గ్రూప్‌లను మాత్రమే ఉగ్రవాద సంస్థలుగా జాబితాలో చేర్చేవారు. కాగా, శనివారం జమ్ముకశ్మీర్‌లో భద్రతా దళాలపై దాడుల్లో పాల్గొన్న వారితో సహా పాక్‌లో ఉన్న 23 మంది ఉగ్రవాదులను యూఏపీఏ జాబితాలో చేర్చారు. దీంతో యూఏపీఏ జాబితాలో ఉన్న ఉగ్రవాదుల సంఖ్య 80కి చేరింది. ఇటీవలి కాలంలో ఉగ్ర ముఠాలు భారత్‌లో దాడులకు తెగ ప్రయత్నిస్తున్నాయి. అయితే వాటి ఏటీఎస్, పోలీసులు, అధికారులు అడ్డుకుంటున్నారు. తాజాగా గుజరాత్?లో భారీ ఉగ్రకుట్రను యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) శు క్రవారం అడ్డుకుంది. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న స్లీపర్ సెల్ నెట్‌వర్క్‌ను గుర్తించిన ఏటీఎస్ అధికారులు దాడులు నిర్వహించి 8 మంది ఉగ్రవాదులను అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులు దేశవ్యాప్తంగా సంచలనం రేపాయి. అలాగే ఏటీఎస్ అధికారులు నిర్వహించిన సోదాల్లో

# టెలిగ్రామ్‌కు కేంద్రం నోటీసులు పైరసీ సినిమాలు, ఓటీటీ కంటెంట్ తొలగించాలని ఆదేశం



**న్యూ ఢిల్లీ ::** ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌కు కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. తమ ప్లాట్‌ఫామ్ ద్వారా విస్తృతంగా వ్యాప్తి చెందు తున్న పైరసీ సినిమాలు, ఓటీటీ కంటెంట్, ఇతర ఆడియో–విజువల్ కంటెంట్‌ను వెంటనే నియంత్రించాలని టెలిగ్రామ్‌ను ఆదేశించింది. ఈ దిశగా ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై 15 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని టెలిగ్రామ్‌ను కోరింది. ఇకపై పైరసీ కంటెం ట్‌ను గుర్తించి తొలగించే బాధ్యత పూర్తిగా ప్లాట్‌ఫామ్‌పైనే ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఫిర్యాదులు వచ్చిన తర్వాత ఒక్కో ఛానెల్‌ను తొలగించే విధానాన్ని అనుసరిస్తున్న టెలిగ్రామ్ ఇకపై ఆ విధానాన్ని కొనసాగించరాదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రభుత్వం లేదా హక్కుదారులు ఒక్కో పైరసీ ఛానెల్‌ను గుర్తించి తెలియజేసే వరకు వేచి ఉండకుండా, టెలిగ్రామ్ స్వయంగా తన ప్లాట్‌ఫామ్‌ను నిరంతరం పర్యవేక్షించి, చట్టవిరుద్ధ కంటెంట్‌ను గుర్తించి తొలగించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. కేవలం ఫిర్యాదు అందిన తర్వాత చర్యలు తీసుకోవడం ద్వారా ప్లాట్‌ఫామ్ తన బాధ్యతను నిర్వర్తించినట్లు కాదని కేంద్రం పేర్కొంది. సమాచార సాంకేతిక చట్టం–2000, ఐటీ నిబంధనలు–2021 ప్రకారం మధ్యవర్తిగా టెలిగ్రామ్ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేసింది. ఫిర్యాదులు ఎంత పరిష్కరిస్తున్నారుఫిర్యాదులు ఎంత సమయంలో పరిష్కరిస్తు న్నారు, ఎలాంటి యంత్రాంగాన్ని వినియో గిస్తున్నారు అనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించినట్లు సమాచారం. ప్రభుత్వం తాజా చర్య వెనుక చలనచిత్ర పరిశ్రమ, ఓటీటీ రంగం, ప్రసార సంస్థలు, నిర్మాతలు, పంపిణీదారులు, డిజిటల్ కంటెంట్ సృష్టికర్తల ఆర్థిక ప్రయోజనాలను కాపాడట మేనని అధికారులు తెలిపారు. పైరసీ కారణంగా సృజనాత్మక రంగానికి భారీ నష్టం జరుగుతో ంని, దీనిని అరికట్టేందుకు ప్లాట్‌ఫారమ్‌లను మరింత బాధ్యతాయుతంగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. చట్టవిరుద్ధ కంటెంట్‌పై వెంటనే చర్యలునీట్ రీ–ఎగ్జామ్ సమయంలో ప్రశ్నపత్రాల లీకేజీకి అవకాశం లేకుండా ముందుజాగ్రత్త చర్యగా గత జూన్‌లో టెలిగ్రామ్ సేవలను భారత్‌లో తాత్కాలికంగా పరిమితం చేసిన విషయాన్ని కూడా అధికారులు గుర్తు చేశారు. ఆ అనుభవం తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల బాధ్యతపై ప్రభుత్వం మరింత కఠిన వైఖరి అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. కాపీరైట్ ఉల్లంఘన అనేది కేవలం సివిల్ నేరం మాత్రమే కాదని, 'కాపీరైట్ చట్టం–1957', 'సినిమాటోగ్రాఫ్ చట్టం–1952' ప్రకారం అది క్రిమినల్ నేరంగా కూడా పరిగణిస్తారని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ టెలిగ్రామ్‌కు గుర్తు చేసినట్లు సమాచారం. అందుకే చట్టవిరుద్ధంగా సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, ఇతర కంటెంట్‌ను ప్రసారం చేసే ఛానెల్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్లాట్‌ఫామ్‌పై ఉందని పేర్కొంది. ఐటీ చట్టం–2000, ఐటీ నిబంధనలు–2021 ప్రకారం "డ్యూ డిలిజెన్స్" (తగిన జాగ్రత్తలు) పాటించడం ప్రతి మధ్యవర్తి సంస్థకు తప్పనిసరి అని కేంద్రం స్పష్టం చేసింది. ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# అవి తప్పుడు వార్తలు, ఏ మాత్రం నిజం లేదు'.



**ఇరాన్ :** శాంతి చర్చల్లో పాల్గొన్న ఇరాన్ కీలక నేతలను ఇజ్రాయెల్ సైన్యం హత్య చేయాల నుకున్నట్లు అమెరికా మీడియా ప్రచురించిన కథనాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఆ వార్త పూర్తిగా అవాస్తవమని, అందులో ఏమాత్రం నిజం లేదని ప్రధాని బెంజామిన్ నెతన్యాహు కార్యాలయం స్పష్టంచేసింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ గాలిబాఫ్‌లను హత్య చేసేందుకు ఇజ్రాయెల్ సైన్యం ప్రణాళిక వేసుకుందని న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ గాలిబాఫ్‌లను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకు ందని, ఈ విషయాన్ని ముందే పసిగట్టిన అమెరికా.. ఇరాన్‌కు సమాచారం అందించిం దని న్యూయార్క్ టౌమ్స్ పత్రిక వెల్లడించింది. అయితే 'ఇజ్రాయెల్, ఇరాన్ చర్చల ప్రతినిధు లపై న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన తాజా కథనం పూర్తిగా కల్పితం. వాస్తవాలకు ఏమాత్రం దగ్గరగా లేదు' అని ఎక్స్ వేదికగా ఇజ్రాయెల్ స్పందించింది. ఏప్రిల్‌లో ప్రారం భమైన శాంతి చర్చల సమయంలో ఇరాన్ నేతలపై దాడి జరిగితే చర్చలు పూర్తిగా భగ్నమ వుతాయని అమెరికా భావించిందని న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో పేర్కొన్నది. ఈ తరుణంలో ఈ కథనం వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. దాంతో ఇజ్రాయెల్ స్పందించాల్సి వచ్చింది.

# ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. కనీస మద్దతు ధర పెంపు


**న్యూ ఢిల్లీ :** ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉల్లి కనీస మద్దతు ధరను 13 శాతం మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాలు ఉల్లి ధర రూ.1,875 నుంచి రూ.2,125కు పెరిగింది. ఉల్లి సేకరణను పెంచేందుకు, రైతులకు లాభం చేకూర్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు తక్షణం అమల్లోకి వస్తుందంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో కేంద్రం ఉల్లి ధరను పలుమార్లు పెంచింది. ఉల్లి బఫర్ స్టాక్ సేకరణ మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో కేంద్రం ఉల్లి కనీస మద్దతు ధరను పలుమార్లు పెంచింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, జూన్ 1 నాటికి కేవలం 2 వేల టన్నుల ఉల్లినే ప్రభుత్వం సేకరించగలిగింది. దీంతో, పలుమార్లు ధరలను పెంచింది. ఉల్లి ధర కేజీకి రూ.12.7 నుంచి రూ.15.80కు పెంచుతూ మే 22న ఆదేశాలు జారీ చేసింది. జూన్ 13న ధరను కేజీకి రూ.16.50కు పెంచింది. జూన్ 20న కిలో ఉల్లిపాయల ధరను రూ.18.75కు పెంచింది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, 2025–26లో ఉల్లిపాయల ఉత్పత్తి 307.33 లక్షల టన్నులకు చేరుకుంటుందది.

# రాజీనామా చేసిన పార్టీ ప్రెసిడెంట్ చంద్రిమా భట్టాచార్య



**కోల్‌కతా, జులై 4:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు. మరి కొందరు రెబల్స్‌గా మారి పార్టీని సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో మమతకు ఊహించని షాక్ తగిలింది. సీనియర్ నేత చంద్రిమా భట్టాచార్య టీఎంసీ పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్ పదవికి శనివారం రాజీనామా చేశారు. అంతేకాదు.. పార్టీలో తనకు కేటాయించిన అన్ని పదవులకు కూడా ఆమె రాజీనామా చేశారు. నెల రోజుల్లోనే రాజీనామా.. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే చంద్రిమా భట్టాచార్యను జూన్ మొదటి వారంలో రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. పదవిలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ఆమె తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం. ముదిరిన ఆధిపత్య పోరుతృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకుంది. తమదే అసలైన టీఎంసీ అని ప్రకటిస్తూ ఓ సమావేశం కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రితబ్రతతో పాటు ఫిర్హాద్ హకీమ్, జావేద్ ఖాన్, సందీపన్ సాహా, అఖ్రూజమాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్



భారత క్రికెట్ ప్రపంచంలో ప్రస్తుతం అత్యంత ఆసక్తి రేకెత్తిస్తున్న ప్రశ్న.. 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఎప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయబోతున్నాడు? టీమిండియాలో అతడికి ఎప్పుడు అవకాశం వస్తుందా అని అభిమానులంతా కళ్లల్లో ఒత్తులు వేసుకుని చూస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జులై 4న మాంచెస్టర్ వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగబోతున్న నేపథ్యంలో.. అందరి దృష్టి భారత తుది జట్టు పైనే ఉంది. వైభవ్‌ను జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్స్ పెరుగుతున్న తరుణంలో, భారత బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయన ఇచ్చిన సమాధానం ప్రకారం.. ఈ యువ ఆటగాడు బరిలోకి దిగడానికి మరికొంత కాలం వెయిటింగ్ తప్పదని స్పష్టమైంది. ఆ ముగ్గురు స్టార్ బ్యాటర్లను పక్కన పెట్టలేంటీమిండియా మేనేజ్‌మెంట్ ప్రస్తుతానికి విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చడానికి సిద్ధంగా లేదని మోర్నే మోర్కెల్ స్పష్టం చేశారు. ప్రస్తుతం భారత టాప్ ఆర్డర్‌లో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ వంటి సీనియర్, పవర్‌ఫుల్ బ్యాటర్లు ఉన్నారని, వారిలో ఎవరినీ అంత సులభంగా జట్టు నుంచి డ్రాప్ చేయలేమని ఆయన తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తూ, అద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్న ఆటగాళ్లపై నమ్మకం ఉంచడం టీమ్ మేనేజ్‌మెంట్ బాధ్యత అని మోర్కెల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వరల్డ్ కప్ హీరో సంజూ శాంసన్‌పై నమ్మకంవైభవ్ సూర్యవంశీ జట్టు ఎంపికపై కోచ్ మోర్కెల్ మరింత వివరంగా మాట్లాడారు. "సంజూ శాంసన్ ఇటీవలి టీ20 వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచాడు. అంతేకాకుండా ఐపీఎల్ సీజన్లలో కూడా పరుగుల వరద పారించాడు. కోచింగ్ స్టాఫ్ పరంగా చూస్తే, ఇప్పటికే నిరూపించుకున్న సీనియర్ ఆటగాళ్లకు పూర్తి మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యం. ఒక యువ ఆటగాడు అవకాశం కోసం ఎదురుచూడటం అనేది క్రికెట్‌లో చాలా సహజమైన విషయం. అది జట్టుకు మంచిదే అయినప్పటికీ, మేము కేవలం ఒక టాప్ ఆర్డర్ బ్యాటర్ గురించే కాకుండా, మొత్తం జట్టు ప్రయోజనాలను, గెలుపు అవకాశాలను ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది" అని మోర్కెల్ వివరించారు. అయితే వైభవ్ సూర్యవంశీ ప్రతిభను కోచ్ మోర్కెల్ తక్కువ చేయలేదు. నెట్స్ ప్రాక్టీస్ సమయంలో తానే స్వయంగా వైభవ్‌కు బౌలింగ్ వేసి ట్రైనింగ్ ఇచ్చానని, ఈ 15 ఏళ్ల కుర్రాడి బ్యాటింగ్ నైపుణ్యం చూసి తాను ఎంతగానో ప్రభావితమయ్యానని కొనియాడారు. వైభవ్ చాలా తక్కువ సమయంలోనే జట్టులోని మిగతా సీనియర్ ఆటగాళ్లతో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకున్నాడని, అతడి భవిష్యత్తు చాలా బాగుంటుందని చెప్పారు. భవిష్యత్తులో వైభవ్‌కు అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటాడనే నమ్మకం తనకు ఉందని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఇంగ్లాండ్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ విషయానికి వస్తే, దురదృష్టవశాత్తూ ఇరు జట్ల మధ్య జరగాల్సిన మొదటి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో ఇరు జట్లు ఇప్పుడు రెండో మ్యాచ్‌పైనే పూర్తి దృష్టి పెట్టాయి. ఈ కీలకమైన రెండో ముఖాముఖి పోరు జులై 4న మాంచెస్టర్ మైదానంలో జరగనుంది. ఈ సిరీస్‌లో ఎలాగైనా పట్టు సాధించాలని భారత్ చూస్తుండగా, హోమ్ గ్రౌండ్‌లో సత్తా చాటాలని

# మళ్లీ షాకిస్తోంది.. పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. కానీ ఉన్నట్టుండి ఒక్క రోజులోనే భారీగా పెరిగింది. గత కొన్ని రోజులుగా దేశీయంగా పసిడి ధరలు రికార్డు స్థాయిలో పడిపోతుండటం ధరల నుంచి ఉపశమనం పొందుతున్న మహిళలకు ఇప్పుడు షాకిస్తున్నాయి. అయితే నిన్న తులం బంగారం ధరపై ఏకంగా రూ.3 వేలకుపైగా ఎగబాకింది. అలాగే వెండిపై రూ.5 వేల వరకు పెరిగింది. ఇక జూలై 4వ తేదీన బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రతి రోధరపై ఏకంగా రూ.3 వేలకుపైగా ఎగబాకింది. జు బంగారం ధరలు ఉదయం 11 గంటల ప్రాంతంలో అప్‌డేట్ అవుతుంటాయని గుర్తించుకోండి.

ప్రధాన నగరాల్లో ధరలు:

హైదరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,47,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,760 వద్ద ట్రేడవుతోంది. బంగారంతో పాటు, వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధరలు 2% కంటే ఎక్కువగా పెరగడంతో దేశీయ మార్కెట్‌లో కూడా దాని ధరలు పెరిగాయి. ఇదిలా ఉండగా, భారతదేశంలో వెండి ధరలు. విజయవాడ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,47,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,760 వద్ద ట్రేడవుతోంది. ఢిల్లీ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,47,160 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,910 వద్ద ట్రేడవుతోంది. ముంబై -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,47,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,760 వద్ద ట్రేడవుతోంది. చెన్నై -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,570 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,37,010 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరు -24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,47,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,760 వద్ద ట్రేడవుతోంది. కోల్‌కతా -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,47,010 ఉండగా, అదే 22 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,47,010 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,760 వద్ద ట్రేడవుతోంది. చెన్నై -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,570 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,760 వద్ద ట్రేడవుతోంది.

ఇక వెండి విషయానికొస్తే.. హైదరాబాద్, చెన్నై, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,60,100 వద్ద ట్రేడవుతుండగా, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరు ప్రాంతాల్లో రూ.2,50,100 వద్ద ట్రేడవుతోంది.





# వాడిపనైపోయింది, ఇక ఆడలేడు.. ఇప్పటికైనా అతడిని రంగంలోకి దింపడయ్యా సామీ..

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా అర్ధాంతరంగా రద్దయినప్పటికీ, టీమిండియా ఓపెనింగ్ స్థానంపై సరికొత్త వివాదం రాజుకుంది. వరుసగా విఫలమవుతున్న సంజూ శాంసన్ స్థానంలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకోవాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ టీమ్ మేనేజ్‌మెంట్‌ను గట్టిగా డిమాండ్ చేశారు. ఇంగ్లాండ్‌తో తొలి భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా జరిగిన మొదటి టీ20 మ్యాచ్ ఫలితం తేలకుండానే ముగిసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 189 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే, భారత ఇన్నింగ్స్ సాగుతున్నంత సేపు పడుతూ ఆగుతూ ఇబ్బంది పెట్టిన వర్షం, ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత మరింత ఉధృతంగా మారింది. ఎంతసేపటికీ వాన తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. పరుగుల వరద పారే మ్యాచ్‌ను చూద్దామనుకున్న అభిమానులకు వర్షం తీవ్ర నిరాశను మిగిల్చింది. మరోసారి నిరాశపరిచిన సంజూ శాంసన్. భారత ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు నమోదైనప్పటికీ, ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజూ శాంసన్ మరోసారి చేతులెత్తేశాడు. ఇప్పటికే ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఘోరంగా విఫలమైన సంజూ, ఇంగ్లాండ్‌పై కూడా అదే పేలవ ఫామ్‌ను కొనసాగించాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 7 బంతులను ఎదుర్కొని, కేవలం ఒక్కటంటే ఒక్క పరుగు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. తన స్థానాన్ని భర్తీ చేయడానికి యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ సిద్ధంగా ఉన్నాడని తెలిసి కూడా, సంజూ బాధ్యతారాహిత్యంగా ఆడటంపై అభిమానులు, మాజీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక మ్యాచ్‌లో ఆడితే, తర్వాతి నాలుగు మ్యాచ్‌లలో విఫలమవ్వడం సంజూకు వ్యక్తమవుతున్నాయి. సంజూ శాంసన్ వరుస వైఫల్యాల నేపథ్యంలో, భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ రంగంలోకి దిగారు. వయసుతో సంబంధం లేకుండా అద్భుత ప్రతిభ కనబరుస్తున్న వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీకి మేనేజ్‌మెంట్‌ను గట్టిగా కోరారు. మరోవైపు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సైతం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయాలను తప్పుపట్టారు. ఫామ్‌లో లేని ఆటగాళ్లను వెనుకేసుకొస్తూ, వైభవ్ లాంటి యువ

# బ్యాంకింగ్ కస్టమర్లకు పెద్ద ఊరట.. వడ్డీ రేట్లపై ఆర్బీఐ మళ్లీ వెనక్కి..!



ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రానున్న ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో వడ్డీ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు. వచ్చే నెలలో జరిగే ఎంపీసీ కమిటీ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని ప్రచారం సాగుతోంది. గత మూడు సమావేశాల్లోనూ ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచలేదు. వడ్డీ రేట్లను యాథాతథంగా ఉంచుతూ వస్తోంది. అయితే వచ్చే నెలలో జరిగే సమావేశంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే జరిగితే లోన్లు తీసుకున్నవారికి ఈఎంఐలు పెరగడంతో పాటు కొత్తగా లోన్లు తీసుకునేవారికి అధిక వడ్డీ పడనుంది. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేవారికి మాత్రం అధిక వడ్డీ వల్ల లబ్ది చేకూరనుంది.

వడ్డీ రేట్ల పెంపు లేనట్లేనా..?

మొన్నటివరకు అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం, గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు, ముడి చమురు ధరలు పెరగడం వంటి కారణాల వల్ల ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో వడ్డీ రేట్లను పెంచడంపై ఆర్బీఐ వెనక్కి తగ్గింది. కానీ ప్రస్తుతం యుద్ధం ముగిసిపోవడం, అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందంపై సంతకాలు పెట్టడం, ముడి చమురు ధరలు తగ్గిన క్రమంలో అంతర్జాతీయంగా పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఈ సానుకూల పరిస్థితుల క్రమంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశముందని వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ విషయంపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. వడ్డీ రేట్ల పెంపు గురించి ఇప్పుడు మాట్లాడటం తొందరపాటు చర్య అవుతుందని అన్నారు. వడ్డీ రేట్ల పెంపుకు సిద్ధమైతే తమ విధాన వైఖరిని ఇప్పటికే మార్చుకునేవాళ్లమంటూ వ్యాఖ్యానించారు. వచ్చే సమీక్ష సమావేశంలో వడ్డీ రేట్ల పెంపునకు సిద్ధమైతే తమ వైఖరిని తటస్థం నుంచి నియంత్రణ స్థాయికి మార్చుకునేవాళ్లమని అభిప్రాయపడ్డారు. ద్రవ్యోల్బణం విషయంలో అప్రమత్తంగా ఉన్నామని, అది గరిష్ఠ పరిమితికి చేరిందని వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతం.. భవిష్యత్తులో గణాంకాల ఆధారంగానే వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని సంజయ్ మల్హోత్రా వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలను బట్టి చూస్తే రాబోయే సమావేశంలో వడ్డీ రేట్ల పెంపు ఉండదని అర్థమవుతోంది. అంతర్జాతీయ స్థాయిలో ఉద్రిక్తతలు తగ్గడం, పరిస్థితులు సాధారణ స్థాయికి చేరుకోవడం శు

## సైలెంట్‌గా శ్రీలంకను ఉతికేస్తున్న సాయి సుదర్శన్, పడిక్కల్!






క్రికెట్ అభిమానులంతా ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌పై ఫోకస్ పెడితే, మరోవైపు శ్రీలంకపై మన కుర్రాళ్లు ఇరగదీస్తున్నారు. ముఖ్యంగా సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ అయితే లంకను ఓ ఆట ఆడుకుంటున్నారు. శ్రీలంక 'ఏ'తో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో భారత్ 'ఏ' జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి పటిష్ట స్థితిలో నిలిచింది. గాలే వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ అజేయ సెంచరీతో మెరవగా, దేవదత్ పడిక్కల్ 94 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును బలమైన స్థితికి చేర్చాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 181 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 247/1 స్కోరు చేసింది. ప్రస్తుతం శ్రీలంక 'ఏ' తొలి ఇన్నింగ్స్ స్కోరుతో పోలిస్తే భారత్ ఇంకా 119 పరుగులు వెనుకబడి ఉంది. రెండో రోజు ఉదయం 288/5 స్కోరుతో ఆట ప్రారంభించిన శ్రీలంక 'ఏ' మరో 78 పరుగులు మాత్రమే జోడించి 366 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ సహన్ అరచ్చిగే అద్భుతంగా బ్యాటింగ్ చేసి 127 పరుగులు సాధించాడు. అయితే భారత బౌలర్లు చివరి దశలో అద్భుతంగా పుంజుకుని ప్రత్యర్థి ఇన్నింగ్స్‌కు ముగింపు పలికారు. భారత్ తరపున గుర్నూర్ బ్రార్, సరాంశ్ జైన్ తలో నాలుగు వికెట్లు పడగొట్టి శ్రీలంకను భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. చివరి మూడు వికెట్లు కేవలం 12 బంతుల వ్యవధిలోనే కోల్పోవడం శ్రీలంకకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 'ఏ'కు ఓపెనర్లు శుభారంభం అందించారు. అమన్ మోఖాడే 66 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యం అనంతరం అవుట్ అయినప్పటికీ, ఆ తర్వాత సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ ఇన్నింగ్స్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ఇద్దరూ ఓపికగా ఆడుతూ చెడు బంతులను బౌండరీలకు తరలించారు. టీ విరామ సమయానికి భారత్ 111/1తో నిలిచింది. చివరి సెషన్‌లో శ్రీలంక బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఈ జోడీ ఆధిపత్యం చెలాయించింది. సాయి సుదర్శన్ 30వ ఓవర్‌లో అర్ధ సెంచరీ పూర్తి చేసి, 56వ ఓవర్‌లో అద్భుత సెంచరీ నమోదు చేశాడు. అతడు 104 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరోవైపు దేవదత్ పడిక్కల్ కూడా అద్భుత బ్యాటింగ్‌తో 94 పరుగుల వద్ద నాటౌట్‌గా నిలిచి సెంచరీకి చేరువలో ఉన్నాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 'ఏ' 247/1 స్కోరుతో నిలిచి, కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయింది. సుదర్శన్-పడిక్కల్ జోడీ మూడో రోజు కూడా ఇదే జోరు కొనసాగిస్తే భారత్ 'ఏ' భారీ ఆధిక్యం సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## బ్యాంక్ ఆఫ్ బరోడాకు బిగ్‌షాక్.. రూ.63.6 లక్షల జరిమానా.

భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ.63.60 లక్షల జరిమానా విధించింది. ఆర్‌బిఐ ప్రకారం, ఆ బ్యాంకు కొన్ని సందర్భాల్లో వినియోగదారుల నుండి నిర్దేశించిన రేటు కంటే అధిక వడ్డీ రేట్లను వసూలు చేయడంతో పాటు, కేవైసీ (నో యువర్ కస్టమర్) నిబంధనలను కూడా సరిగ్గా పాటించడంలో విఫలమైంది. ఈ లోపాలను గుర్తించిన ఆర్బీఐ ఈ చర్య తీసుకుంది. ఏ కారణాల వల్ల జరిమానా విధించారు? బ్యాంక్ ఆఫ్ బరోడా కొన్ని రుణ ఖాతాలపై నిర్దేశించిన వడ్డీ రేటు కంటే ఎక్కువ వడ్డీ రేట్లను వినియోగదారుల నుండి వసూలు చేసినట్లు కనుగొన్నట్లు ఆర్‌బిఐ పేర్కొంది. అంతేకాకుండా, ఆ బ్యాంకు కొంతమంది వినియోగదారుల కేవైసీ సమాచారాన్ని నిర్దేశిత కాలపరిమితిలోగా సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ (జఖ్జ=)కి అప్‌లోడ్ చేయడంలో విఫలమైంది. ఇది ఆర్‌బిఐ కేవైసీ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుంది. కస్టమర్ లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదు:



నియంత్రణ అవసరాలను పాటించనందువల్ల మాత్రమే ఈ జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు కస్టమర్లు తమ ఖాతాలు లేదా డిపాజిట్ల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. విచారణ తనిఖీ సమయంలో కనుగొన్న లోపాల ఆధారంగా కేంద్ర బ్యాంకు గతంలో బ్యాంక్ ఆఫ్ బరోడాకు షో-కాజ్ నోటీసు జారీ చేసింది. బ్యాంకు స్పందన, ఇతర పత్రాలను స్వీకరించిన తర్వాత ఆర్‌బిఐ ఈ విషయాన్ని సమీక్షించింది. ఈ సమీక్షలో ఆరోపణలు నిజమ ని తేలి, బ్యాంకుపై రూ.63 .60 లక్షల జరిమానా విధించింది. కేవైసీ నిబంధనల పాటించడంపై ఆర్‌బిఐ కఠిన వైఖరి: గత కొన్ని నెలలుగా, కేవైసీ, కస్టమర్ సర్వీస్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆర్‌బిఐ బ్యాంకులను కోరుతోంది. క్రమానుగత తనిఖీల సమయంలో ఉల్లంఘనలు కనుగొనబడితే, కేంద్ర బ్యాంకు వెంటనే జరిమానాలు విధిస్తోంది. బ్యాంకింగ్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మార్చడ మే దీని లక్ష్యం. భవిష్యత్తులో సమస్యలను నివారించడానికి వినియోగదారులు తమ బ్యాంక్ ఖాతా కేవైసీని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. నియంత్రణ నిబంధనలను పాటించడం అత్యవసరం అనే సందేశాన్ని ఈ చర్య బ్యాంకులకు ఇస్తుంది.



## సూపర్ సుబ్బు’ వెబ్ సిరీస్ రివ్యూ.. సందీప్ కిషన్ సూపర్ అనిపించాడా లేదా..? వెబ్ సిరీస్ రివ్యూ: సూపర్ సుబ్బు

నటీనటులు: సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మానస చౌదరి, బ్రహ్మానందం, సంపూర్ణేశ్ బాబు, మురళీ శర్మ, జీవన్, గెటప్ శ్రీను, హైపర్ ఆది తదితరులుసంగీతం: అనుదీప్ దేవ్సినిమాటోగ్రఫీ: షాజీ ఆరోన్ఎడిటింగ్: విప్లవ్ నైషధందర్శకుడు: మల్లిక్ రామ్నిర్మాతలు: రాజీవ్ చిలక, భరత్ లక్ష్మీపతికథ:సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు (సందీప్ కిషన్) ఓ సాధారణ యువకుడు. అతని తండ్రి కుక్కుటేశ్వర్ రావు (మురళీ శర్మ) ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు. కొడుకు చేతకానివాడని, ఏ పనీ సరిగ్గా చేయలేడని తండ్రికి ఎప్పుడూ చులకన భావం ఉంటుంది. ఈ క్రమంలోనే సుబ్బుకి దివ్య (మానస చౌదరి)తో వివాహం నిశ్చయం చేస్తాడు తండ్రి. కానీ, ప్రస్తుతం చేస్తున్న తాత్కాలిక ఉద్యోగాన్ని శాశ్వతం (పర్మినెంట్) చేసుకుంటేనే పెళ్లి జరుగుతుందని షరతు పెడతాడు. ఉద్యోగం పర్మినెంట్ కావాలంటే, ప్రిన్సిపాల్ మధుసూధన్ (బ్రహ్మానందం) చెప్పినట్లుగా ‘మాకీపూర్’ అనే మారుమూల గ్రామానికి సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా వెళ్లాల్సి వస్తుంది. అసలు ఎలాంటి ప్రాథమిక అవగాహన లేని ఆ అమాయకపు ఊరిలో సుబ్బు అడుగుపెట్టాక ఏం జరిగింది? అక్కడ శారీరక సంబంధాలు, కుటుంబ నియంత్రణపై ప్రజలకు ఎలా అవగాహన కల్పించాడు? ఆ ప్రయాణంలో యూ ట్యూబర్ స్వాతి (మిథిలా పార్కర్) పరిచయం అతని జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి సాధారణ సుబ్బు, ‘సూపర్ సుబ్బు’గా ఎలా మారాడు అనేది ఈ సిరీస్ ప్రధాన కథాంశం.కథనం:మన సమాజంలో ‘సెక్స్ ఎడ్యుకేషన్’ అనే పదం పలకడానికి కూడా ఆలోచిస్తారు.. మాట్లాడినా వింతగా చూస్తుంటారు. అలాంటిది అదే టాపిక్‌తో సిరీస్ చేయడం అంటే మాటలు కాదు.. అది కూడా చిన్న బూతు కూడా లేకుండా కుటుంబం అంతా కలిసి కూర్చుని చూసేలా తీయడం అంటే కత్తి మీద సామే. అది చేసి చూపించారు మల్లిక్ రామ్. నగరాల్లో సెక్స్ ఎడ్యూకేషన్ మీద కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, పల్లెటూళ్లలో మాత్రం ఇది ఇప్పటికీ ఒక బూతులాగే చూస్తారు. ఇలాంటి సున్నితమైన పాయింట్‌ను ఎంచుకున్న దర్శకుడు మల్లిక్ రామ్, దాన్ని ఎక్కడా అసభ్యతకు చోటు లేకుండా చాలా హుందాగా తెరపైకి తీసుకురావడంలో విజయం సాధించారు. ఓ మారుమూల గ్రామానికి వెళ్లిన అధికారికి ఎదురయ్యే సవాళ్లను, అక్కడి ప్రజల అమాయకత్వాన్ని వినోదాత్మకంగా చూపించారు. ముఖ్యంగా కష్టమైన శాస్త్రీయ విషయాలను సైతం పామరులకు అర్థమయ్యేలా చెప్పిన తీరు ఆకట్టుకుంటుంది. ఉదాహరణకు, మగ పిల్లాడు పుట్టాలనే కోరికతో మహిళలు పడే ఇబ్బందులను గమనించిన హీరో.. వారికి క్రోమోజోముల గురించి సైన్స్ క్లాస్ పీకకుండా, రెండు పూల కుండీల ఉదాహరణతో అద్భుతంగా వివరిస్తాడు. “కుండీల్లోని మట్టి ఒకటే అయినప్పటికీ, మనం నాటే విత్తనాన్ని బట్టే మొక్క వస్తుంది కదా.. అలాంటప్పుడు పిల్లల లింగ నిర్ధారణలో స్త్రీల తప్పు ఏముంటుంది?” అని వివరించిన తీరు ఆలోచింపజేస్తుంది. ఇలాంటి అర్థవంతమైన సన్నివేశాలు సిరీస్‌కు ప్రధాన బలం. అయితే, కథనంలో కొన్ని లోపాలు కూడా స్పష్టంగా కనిపిస్తాయి. కొన్ని సన్నివేశాలు లాజిక్‌కు దూరంగా అనిపిస్తాయి. అలాగే, కథను అనవసరంగా సాగదీసిన భావన కలుగుతుంది. పాత్రల మధ్య ఉండాల్సిన భావోద్వేగ బంధం బలహీనంగా ఉండటంతో, ప్రేక్షకులు కథలో పూర్తిగా లీనం కాలేరు. అయినప్పటికీ, మధ్యమధ్యలో వచ్చే



## ఆ సినిమాతో కెరీర్ పీక్స్.

హీరోయిన్ నభా నటేష్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. రామ్ పోతినేని, డైరెక్టర్ పూరి కాంబోలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. కానీ అదే సమయంలో అనుహ్యంగా సినిమాలకు దూరమయ్యింది. తాజాగా నభా నటేష్ తన కెరీర్‌లో ఎదురైన సవాళ్లు, ముఖ్యంగా రెండేళ్ల సుదీర్ఘ విరామం గురించి ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత జీవితం, భవిష్యత్ ప్రణాళికల గురించి ఆమె వివరించారు. 2015లో కన్నడ చిత్రంతో తన సినీ కెరీర్‌ను ప్రారంభించిన నభా నటేష్, ఆ తర్వాత తెలుగులో నన్ను దోచుకుందువటే చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇస్మార్ట్ శంకర్, వజ్రకాయ వంటి చిత్రాలతో మాస్, యూత్, క్లాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తన కెరీర్ పట్ల ఎప్పుడూ ఒక భిన్నమైన ఆలోచనతో ఉంటానని నభా తెలిపారు. సినిమా అంటే కేవలం వృత్తి కాదని, అది తనకొక సృజనాత్మక, ఆధ్యాత్మిక అనుభూతి అని ఆమె అన్నారు. చిన్నప్పటి నుంచి సినిమాలు చూడటం అంటే తనకి చాలా ఇష్టమని, అందుకే నటిగా ప్రతి సినిమాలో కొత్త అనుభవం కోరుకుంటానని పేర్కొన్నారు. 2015లో కన్నడ చిత్రంతో తన సినీ కెరీర్‌ను ప్రారంభించిన నభా నటేష్, ఆ తర్వాత తెలుగులో నన్ను దోచుకుందువటే చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇస్మార్ట్ శంకర్, వజ్రకాయ వంటి చిత్రాలతో మాస్, యూత్, క్లాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తన కెరీర్ పట్ల ఎప్పుడూ ఒక భిన్నమైన ఆలోచనతో ఉంటానని నభా తెలిపారు. సినిమా అంటే కేవలం వృత్తి కాదని, అది తనకొక సృజనాత్మక, ఆధ్యాత్మిక అనుభూతి అని ఆమె అన్నారు. చిన్నప్పటి నుంచి సినిమాలు చూడటం అంటే తనకి చాలా ఇష్టమని, అందుకే నటిగా ప్రతి సినిమాలో కొత్త అనుభవం కోరుకుంటానని పేర్కొన్నారు.ర్యాట్ రేస్ లో భాగంగా సినిమాలు చేయకుండా, తనకు ఆనందం, ఎదురు చూస్తానని నభా వెల్లడించారు. ఉండాల్సి వచ్చిందని, అందుకు గల కారణాన్ని వివరిస్తూ, “నేను లోపల ఉన్న ఎముకలు చిన్న చిన్న ముక్కలైపోయాయి. అప్పుడు నేను ఫ్రాక్చర్ అనుకున్నాను, కానీ సర్జరీ చేయాల్సి వచ్చింది. స్టీల్ రాడ్ , అనేక స్క్రూలు పెట్టారు,” అని వివరించారు. ఈ సంఘటన తనను శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా చాలా ప్రభావితం చేసిందని, ఆ సమయంలో దాదాపు 4-5 సినిమాలు చేస్తున్నానని ఆమె తెలిపారు.



## ఆయన తినే రైస్ మనం తినలేం


తెలుగు సినీ పరిశ్రమలో కింగ్ నాగార్జున స్థానం ప్రత్యేకమైనది. ఆయన వయస్సు పెరుగుతున్నా, యువ హీరోలకు దీటుగా ఫిట్‌గా, ఉత్సాహంగా కనిపిస్తారు. ఆయన ఆరోగ్యం, యవ్వన జీవనశైలి వెనుక ఉన్న రహస్యాలను ఆయనకు చాలా కాలంగా మేకప్ మ్యాన్‌గా పనిచేసిన చంద్ర వెల్లడించారు. నాగార్జున లైఫ్‌స్టైల్, శరీర నిర్వహణ, ఆహారపు అలవాట్లు చాలా మందికి ఆదర్శంగా నిలుస్తాయని చంద్ర పేర్కొన్నారు. వారం రోజుల్లో ఐదు రోజులు నాగార్జున మామూలు ఆహారాన్నే తీసుకుంటారని చంద్ర వివరించారు. అయితే, ఆయన అతిగా తినకుండా, చాలా మితంగా తీసుకుంటారు. ఉదయం అల్పాహారంలో ఒక ఇడ్లీ, లేదా ఒక వడ, లేదా ఒక గారె మాత్రమే తింటారు. ఆకలిగా ఉన్నప్పుడే ఆహారం తీసుకుంటారని, ఆకలి లేనిదే తినరని చంద్ర తెలిపారు. మధ్యాహ్న భోజనంలో కూడా నాగార్జున ప్రత్యేకమైన ఆహార నియమాలు పాటిస్తారు. ఆయన భోజనంలో ప్రతిరోజు బెండకాయ కూర తప్పనిసరిగా ఉండాలి. హాట్ చిప్స్ కూడా తీసుకుంటారు. అన్నం విషయంలో దంపుడు బియ్యాన్ని (పొట్టు తీయని, తవుడు తొలగించని బియ్యం) ఇష్టపడతారు. దీనితో పాటు రసం, ఒక అరటిపండు కూడా ఉంటాయి. ఈ ఐదు రకాల పదార్థాలను చిన్న చిన్న పరిమాణంలో తీసుకుంటారు. ముఖ్యంగా, ఆయనకు అన్నం బాగా మెత్తగా, చిమిడిపోయినట్లు ముద్దగా ఉండటం ఇష్టం. మనం తినడానికి కష్టంగా ఉండేంత మెత్తగా అన్నం ఉండాలని ఆయన కోరుకుంటారని చెప్పుకొచ్చారు.శనివారం రాత్రి నాగార్జునకి పమ్ఫ్రెట్ చేప (తెలుగులో చందువ చేప) అంటే చాలా ఇష్టం. ఔట్‌డోర్ షూటింగ్‌లకు వెళ్లినప్పుడు కూడా చంద్ర గారు ఆయన కోసం స్వయంగా ఈ చేపను వండి పెట్టేవారు. ఈ చేపను ప్రత్యేక పద్ధతిలో తయారుచేస్తారు. సన్నగా తరిగిన వెల్లుల్లి, అల్లం, మిరియాల పొడిని (కారం బదులు) ఆలివ్ ఆయిల్‌లో నానబెట్టి, చేపపై వేసి కాల్చుతారు. మామూలుగా వాడే పసుపు, అల్లం ముద్ద వంటివి వాడరు. ఈ వంటకాన్ని నాగార్జున ఎంతో ఇష్టంగా, ఒక్కోసారి ఒకటి రెండు చేపలు

## ‘రావు బహదూర్’ మూవీ రివ్యూ.

ప్రియదర్శి హీరోగా, తెలుగు అమ్మాయి నాగదుర్గ హీరోయిన్‌గా ఒక సినిమా ప్రారంభమైన సంగతి తెలిసిందే. దొండపాటి వంశీరెడ్డి తెరకెక్కిస్తోన్న ఈ సినిమా ఫస్ట్ లుక్ తో పాటు టైటిల్ ను గురువారం (జూన్ 26) అధికారికంగా అనౌన్స్ చేశారు మేకర్స్. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు ‘ఇడుపు కాగితం’ అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు మేకర్స్. అయితే ఈ టైటిల్ ప్రకటించినప్పటినుంచి సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ జరుగుతోంది. అసలు ‘ఇడుపు కాయితం’ అంటే ఏమిటి? అని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే ఇది పూర్తిగా తెలంగాణ మాండలికానికి చెందిన పదం. దీంతో ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారికి ఈ పదం పెద్దగా పరిచయం లేదు. అంతెందుకు హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన నేటి తెలంగాణ తరానికి కూడా ఈ ఇడుపు కాగితం అంటే అర్థం తెలియదు. దీంతో కొంతమంది నెటిజన్లు ఈ సినిమా పేరుపై సెటైర్లు వేస్తున్నారు? దీనిని తెలుగు భాషలో డబ్ చేస్తారా? సబ్ టైటిల్స్ అయినా పెడతారా? అంటూ నెగెటివ్ కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై తెలంగాణకు చెందిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు స్పందిస్తున్నారు. ‘ఇడుపు కాగితం’ పదానికి అర్థమేంటో క్లారిటీ ఇస్తున్నారు.

‘ఇడుపు కాయితం’ పదం విషయానికి వస్తే.. ఇందులో ఇడుపు, ఇడుసు అంటే వదలిపెట్టడం అని అర్థం. అంటే విడిచిపెట్టేటప్పుడు రాసుకునే ఒక అగ్రిమెంటే ఈ ఇడుపు కాగితం. కరెక్ట్ గా మన భాషలో చెప్పాలంటే విడాకుల పత్రం అన్నమాట. ఇప్పుడంటే భార్యాభర్తలు విడిపోవాలంటే విడాకులు తీసుకకుంటున్నారు. ఇందు కోసం చట్ట ప్రకారం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే కొన్నేళ్ల ముందు కలిసి నడవలేమని నిర్ణయించుకున్న భార్యాభర్తలు పెద్ద మనుషుల సమక్షంలో విడిపోవడానికి ఒక ఒప్పందం పత్రం రాసుకునే వారట. దీన్నే ఇడుపు కాయితం అని పిలిచేవారు. ఇప్పటికీ తెలంగాణలోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని జంటలు ఇడపు కాయితం రాసుకునే విడిపోతున్నారట. అయితే ఈ అర్థం తెలియక కొందరు నెటిజన్లు ఈ సినిమా పేరును ట్రోల్ చేస్తున్నారు. అదే సమయంలో తెలంగాణ మాండలికాన్ని అవమానపర్చొద్దంటూ తెలంగాణ మేధావులు, విద్యావేత్తలు ట్రోలర్లకు కౌంటర్లు ఇస్తున్నారు.నటీనటులు:నటుడిగా సత్యదేవ్ తన మార్క్ చూపించాడు. మరోసారి తన అద్భుతమైన నటనతో సినిమాకు ప్రాణం పోశాడు. ఒకవైపు యువకుడిగా, మరోవైపు మానసిక సంఘర్షణ అనుభవించే వృద్ధుడిగా రెండు వేరియేషన్స్‌లో అదరగొట్టాడు. ముఖ్యంగా కొడుకు విషయంలో అనుమానపడే సన్నివేశాల్లో అతని కోపం, భయం, కసి అన్నీ ముఖకవళికల్లో అద్భుతంగా పలికించాడు. హీరోయిన్ దీపా థామస్ చూడటానికి చాలా అందంగా ఉండటమే కాకుండా, తన క్యారెక్టర్‌కు తగ్గట్టుగా బాగా నటించింది. హీరో స్నేహితుడిగా నటించిన వికాస్ ముప్పాల పాత్ర కూడా చాలా బాగుంది, సత్యదేవ్ తర్వాత స్క్రీన్ మీద ఎక్కువగా కనిపించేది అతనే. హీరో కొడుకుగా చేసిన పిల్లోడు బాగానే ఆకట్టుకున్నాడు, మిగతా ఆర్టిస్టులు తమ పరిధి మేరకు న్యాయం చేశారు.టెక్నికల్ టీం:సాంకేతికంగా చూసుకుంటే స్మరణ్ సాయి అందించిన సంగీతం కంటే నేపథ్య సంగీతం చాలా బాగుంది. వింటేజ్ ఫీల్ తెప్పించేలా ఉంది. సినిమా ఆర్ట్ వర్క్ చాలా సహజంగా ఉంది.

సినిమాటోగ్రాఫర్ కార్మిక్ పర్మార్ తన కెమెరాతో 1960, 90ల వాతావరణాన్ని కళ్లకు కట్టినట్లు చూపించాడు. అప్పటి కాలానికి తగ్గట్లుగా డిజైన్ చేసిన కాస్ట్యూమ్స్ సినిమాకు ప్లస్ అయ్యాయి. వెంకటేష్ మహానే ఈ సినిమాను ఎడిట్ చేసారు. అక్కడక్కడా కాస్త స్లోగా అనిపించినా బాగుంటుంది. దర్శకుడు కూడా తానే కాబట్టి ఎడిటింగ్ మైనస్‌లు ఏమైనా ఉన్నా వాటన్నింటినీ ఆయనే బాధ్యత తీసుకోవాలి. నిర్మాణ విలువలు బాగున్నాయి, మేకర్స్ ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది.పంచ్ లైన్:ఓవరాల్‌గా రావు బహదూర్.. రెగ్యులర్ కాదు.. డిఫరెంట్ సైకలాజికల్ థ్రిల్లర్..!




## ఆహాలో మరో ఇన్నోవేటివ్ రియాలిటీ షో.




సరికొత్త కంటెంట్ తో ఆడియెన్స్ ను ఎప్పటికప్పుడు కొత్తగా ఎంగేజ్ చేస్తున్న ఆహా ఓటీటీ టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్ పేరుతో మరో ఇన్నోవేటివ్ రియాలిటీ షోను మన ముందుకు తీసుకొస్తోంది. జూలై 3వ తేదీ నుంచి ఈ రియాలిటీ షో ఆహాలో స్ట్రీమింగ్ కాబోతోంది. మంచు లక్ష్మి, వైవా హర్ష, రశ్మి గౌతమ్ ఈ కార్యక్రమానికి జ్యూరీగా వ్యవహరించనున్నారు. విశ్వభారత్, ఫేమస్ రామ్, సింధు కసారం, అనిరుధ్ నారాయణం, రవి కిరణ్ బేవర, అఖిల్ జాక్సన్, దయానా, రవి, గౌతమ్ కుమార్, అమృత భూపతిరాజు, గ్రాండ్‌పా కిచెన్ టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్ టైటిల్ కోసం పోటీ పడుతున్నారు.

8 ఎపిసోడ్స్ గా ఈ రియాలిటీ షో ప్రసారం కానుంది. ప్రతి ఎపిసోడ్ లో ప్రత్యేక థీమ్ తో కూడిన ఛాలెంజ్ లను కంటెస్టెంట్స్ ఎదుర్కోవాల్సిఉంటుంది. సోషల్ మీడియాలోని వినోదాన్ని వీక్షకులకు అందిస్తూ సాగే ‘టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్’ రియాలిటీ షో సరికొత్త విజువల్ ప్రెజెంటేషన్, మేకింగ్ తో ఆకట్టుకోనుంది. కంటెస్టెంట్స్ సోషల్ మీడియా ఛాలెంజ్‌లు, రీల్స్ తో సాగే టాస్క్‌లలో పాల్గొంటారు. దీంతో ఈ

“This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.